ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74993

ఉదయం ★ ★ Regd. A-394

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి: 1 సంచిక: 265 :: సికిందరాబాద్, 27-6-1961 మంగళవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాజియల్ 99 అం॥ వరకు	
కంటాక్టు కాలం అం॥ 13	4-00
(100 అం॥, 12 వెలలు ,,	3-00
కంపెనీలు, బాండర్లు, కోర్టు వేటినులు ,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు ,,	4-00

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు 15-00	రు 12-00
మూడు నెలలకు	రు 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

న్యాయస్థానాల్లో రాజకీయవాదుల ప్రమేయం తగదు

గవర్నరు శ్రీ సచార్ హెచ్చరిక

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నేరవిచారణ సదస్సుకు ప్రారంభోత్సవం

హైదరాబాద్, జూన్ 26

"రాజకీయవ్యక్తులు వేలుపెట్టకపోయినటయితే న్యాయసానం సురక్షితంగా పనిచేయగలదు. కానిరాజకీయ పరిణామాలు ఇప్పు డిప్పుడే ప్రవేశిస్తున్నదేశం మనది. అయినప్పుడు వారు అడుగడుగునా ప్రవేశిస్తూనే ఉంటారు" అన్నారు, గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్.

శక్తి, సమర్థ్యాలతోపాటు స్వేచ్ఛా ఋజువర్తనం కలవారితో న్యాయస్థానం పనిచేసినప్పుడే ప్రజాస్వామ్యం సక్రమంగా వర్ధిల్లగలదు. న్యాయమూర్తులు గా పనిచేసే విశ్రాంతి తీసుకున్నవారు ఇతరవంనలో పనిచేయకుండా ఉండడం ఉచితం" అని ఆంధ్రగవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ ఇక్కడ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న నేరవిచారణవ్యవస్థ" సదస్సుకు ప్రారంభోత్సవంచేస్తూ ఉద్బోధించారు.

నేర నిరూపణ కోసం పై అధికారి తన క్రింది వారిపేత కొన్ని సాక్ష్యాలను కల్పిస్తాడు యిలా తన అనుచరులపేత అపకీర్తి, తరువాయికాలంలో అనుచర వర్గాన్ని ఋజుమార్గంలో [illegible] సాధ్యం కాదుకదా అన్నారు శ్రీ సచార్

న్యాయానికి కన్నులు లేవని మన కొక సామెత న్యాయసానంలో విన్నదే ప్రమాణం కనక ఈ సామెత పుట్టినది అయితే మన న్యాయసానం వాది ప్రతివాదుల పట్లపేక్ష విధి నిర్వహణ వల కలిగే అసౌకర్యాలను కూడా గుర్తించి వదిలేయాలన్నారు.

ఈ సందర్భంలో శ్రీ సచార్ తమ అనుభవాన్ని వివరిస్తూ - పంజాబ్ జైలులో వేసిన ఐదుపోటును చూశాను వాడుతన కళానైపుణ్యంతో సన్నాకర్షించాడుఅప్పుడునేను వానిని కొంతకాలం జామీనుమీద విడుదల చేయాలను గడువు పొడిగించవే వాడువచ్చి తనమనకార్యాలువివరించాడు వాకువాడేమీద నమ్మకం కలిగి మిగిలిన శిక్షాకాలాన్ని రద్దు చేసి విడుదల చేయించాను కొద్ది రోజులలోనే వాడు పొరుగుజిల్లాలో ఉద్యోగి అయాడు" అన్నారు

న్యాయ నిర్వహణ విషయంలో శ్రీ సచార్ పొవ్వరిస్తూ, పాక్షిక దృష్టి పనికి రాదన్నారు

ఈసదస్సు జులై 8వ తారీఖు వరకూ సాగుతుంది



నూవర్ సానిక్ యుద్ధ విమాన ప్రయోగానికి ముందు తీసిన చిత్రం. లీఫ్‌టెన్ పైలట్ వింగ్‌కమాండర్ ఎస్ దాస్ (తెల్ల దుస్తులలో మధ్య నున్న వారు) దక్షిణ మంత్రి కృష్ణ మీనన్‌లు అందులో మాడవచ్చు

విద్యార్థుల బాధ్యతలు

రాష్ట్రపతి ఉద్బోధ

పూనా జూన్ 26

విద్యార్థులంతా తమ చదువు పూర్తి కాగానే సాంఘిక సేవాకార్యక్రమాలలో పేరుగుల్లలై కులరహిత వర్గరహిత సమాజాన్ని నెలకొల్పేందుకుకృషి చేయాలనిరాష్ట్రపతిరాజేంద్రప్రసాద్ నేడు విద్యార్థులకు ఉద్బోధించారు

భారత దళిత సేవాసంఘం నడిపిస్తున్న కాస్మోపాలిటన్ హాస్టల్సుకు చెందిన ఒక వందమంది విద్యార్థులు గణేశ్ ఖండ్‌లో రాష్ట్రపతిని కలుసుకొన్నారు. ఈ సంఘ అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ వి యస్. రాజభోజ్ యీ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు

ఈ సంఘం తరపున శ్రీ రాజభోజ్ రాష్ట్రపతికి ఒక నివేదిక సమర్పించారు.

చతుర్థశ రాజ్యాల సభలో మళ్లీ వేడి

అమెరికా, ఫ్రాన్సు ప్రతిపాదనలకు చైనా వైముఖ్యం

జెనీవా జూన్ 26

లావోస్ సమస్యపై జరుగుతున్న చతుర్థశ రాజ్యాల సమావేశంలో తిరిగి నేడు ప్రతిష్టంభన ఏర్పడింది. లావోస్ తటస్థ్యము, అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం విధులు, బాధ్యతలుగురించి అమెరికా, ఫ్రాన్సులుగాలించిన ప్రతిపాదనలను చైనా విదేశాంగ మంత్రి చెన్‌యీ తిరస్కరించటంతో యీ ప్రతిష్టంభన యేర్పడింది.

మూడు రోజుల విరామం అనంతరం, ప్రారంభమైన 23వ సమావేశంలో తిరిగి యీ విధంగా మరో ప్రతిష్టంభన ఏర్పడింది.

లావోస్ యుద్ధం అంతర్జాతీయ సంగ్రామం కాదనీ, అది అంతర్యుద్ధమేనని, కాబట్టి అంతర్జాతీయ యుద్ధ విరమణా సంతర్జాతీయ పరిస్థితులను మక్కికి మక్కిగా లావోస్‌లో నెలకొల్పటం తగదనీ చెప్పియీ అన్నారు.

ఈనాడు ప్రారంభమైన చతుర్థశ రాజ్యాల సమావేశానికి సోవియట్ ఉప విదేశాంగ మంత్రి జార్జి పుష్కిన్ అధ్యక్షత వహించారు.

లాయస్ తటస్థ్యము, అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం విధి బాధ్యతలకు సంబంధించిన సోవియట్ ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు గూడా సమావేశం ఎదుట ఉన్నాయి

ఈ వేళటి సమావేశాన్ని గూడా లావోస్ మితవాద ప్రధాని బౌనోమ్ ప్రతినిధి వర్గము, వారితో పాటుగనే థాయిలాండ్ ప్రతినిధి వర్గమూ బహిష్కరించాయి. లావోస్ రాజకుమారత్రయం మధ్య జ్యూరిక్‌లో త్రైపక్ష ప్రభుత్వం ఏర్పాటు విషయమై ఒక ఒడంబడిక కుదిరింది కాబట్టి, త్వరలోనే బౌనోమ్ ప్రతినిధి వరం మనను మార్చుకొని జెనీవా సమావేశంలో పాల్గొనవచ్చునని పరిశీలకులు తలుస్తున్నారు. ఆ పరిస్థితులలో ఇతర ఇరువర్గ సభల ప్రాతినిధ్యం విషయమై పట్టు జిట్టిన కాయ్ లాండ్ ప్రతినిధి వర్గం తమపట్టుదలను విడి, వారు గూడా సమావేశంలో పాల్గొనే అవకాశము ఉన్నది.

జ్యూరిక్‌లో రాజకుమారత్రయం మధ్య మాలింగా ఒడంబడిక కుదిరిందే గాని, మిశ్రమ ప్రభుత్వానికి ఎవరు నాయకత్వం వహించాలనే విషయమై ఇంకా అంగీకారం కుదరలేదు. తటస్థవర్గ నాయకుడు సౌవన్న ఫౌమానూ తన మిశ్రమ ప్రభుత్వానికి నాయకత్వం వహించాలని, ఆయనకు వరుస సోదరుడైన పాథెట్ లావో నాయకుడు సౌవన్నువాంగ్ పట్టుదల చూపుతున్నారు. గతరాత్రి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ "మేము యింకా సారంగములోనే ఉన్నాము. ఐయటపడడానికి ఇంకా చాలా దూరం నడవాలి." అని సౌవన్నఫౌమా "రాజీ పరిస్థితి" ని అభివర్ణించారు

శ్రీ మీనన్ జెనీవా ప్రయాణం వాయిదా

బొంబాయి, జూన్ 26

చతుర్థశ రాజ్యాల సమావేశంలో పాల్గొనేందుకు జెనీవా బయలుదేరి, బొంబాయిదాకా వచ్చిన శ్రీ కృష్ణమీనన్ ఆకస్మాత్తుగా జెనీవా ప్రయాణాన్ని విరమించుకొని తిరిగి ఢిల్లీకి వెళ్ళిపోవడానికి నిశ్చయించుకున్నారు

ఢిల్లీ నుంచి బొంబాయి వచ్చి రావటంతోనే ఢిల్లీలోని విదేశాంగ మంత్రిత్వశాఖతో టెలిఫోన్‌లో మాట్లాడిన పిమ్మట, జెనీవా ప్రయాణాన్ని విరమించుకొని, ఢిల్లీకి తిరిగి వెళ్ళేందుకు నిశ్చయించుకున్నారు.

అల్జీర్సు, జూన్ 26

గతరాత్రి కనక హోటల్ పై బాంబు పేలిన కారణాన ఐదుగురు గాయపడ్డారు. ఒక మొరాకో ముస్లింను పేరు నెవరో బోలి చేసినట్టు గూడా పోలీసులు తెల్పారు.

కాంగ్రెసు అధ్యక్షుని పర్యటన

హైదరాబాదు, జూన్ 26

తెలంగాణా జిల్లాలలో పర్యటించేందుకుఅఖిలభారతకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి జులై 3 తేదీన కర్నూలు నుంచి మహబూబ్ నగర్ చేరుకుంటారు

జులై 4 తేదీ మెదక్, 5 తేదీ నిజామాబాద్ 6 తేదీ కరీంనగర్, 7 తేదీ వరంగల్లు పట్టణాలలో సభలో ప్రసంగించి 7 తేది రాత్రి వరంగల్లు నుంచి ఢిల్లీ వెళ్తారు ఈ పర్యటనలో ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి, పబ్లిక్ పర్యటన మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారలు కాంగ్రెసు అధ్యక్షుని వెంట ఉంటారు.

వెనిజులాలో అంతర్యుద్ధం

తిరుగుబాటు సైనికులచే రెండు పట్టణాల స్వాధీనం

కార్కాస్ జూన్ 26

కార్కాసికు తూర్పుగా 230 మైళ్ళ దూరంలో పున్న బార్సెలోనా అనే పట్టణాన్ని వ్యూర్టో లాక్రజ్ అనే మరో పట్టణాన్ని ప్రభుత్వ వ్యతిరేక సైన్యాలు స్వాధీనం చేసుకున్నాయ

ఆ రెండు పట్టణాలను తిరుగుబాటు సైనికదళాలు స్వాధీనం చేసుకున్నాయన్నవార్తను "వ్యూర్టోలాక్రజ్" లో వున్న రేడియో కేంద్రంవారుప్రసారంచేశారు

బార్సెలోనాలోవున్న సైనికదళం ఈ ఉదయం తిరుగుబాటు చేసిందని వెనిజులా ప్రభుత్వం ప్రకటించింది విశ్వాసపాత్రులైన సైనికులు తిరుగుబాటును అణచివేయడానికి వెడుతున్నాయని కూడా ప్రకటించింది.

కార్కాస్ ఓడరేవు ప్రాంతంలో గూయిరాలో నలుగురు అధికారులు సైనికులు వాడలను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారు.

సైనిక దళాధికారి లేనివ మయంచూచి సైనికులు తిరుగుబాటు చేశారు. ఈ తిరుగుబాటు ఉదయం 5 30 గంటలకు జరిగింది.

హామర్షెల్డు భారతయాత్ర

న్యూయార్కు, జూన్ 26

జులై 10 వ తేదీ నుంచి జెనీవాలో జరిగే సాంఘిక, ఆర్థిక మండలి సమావేశాలలో పాల్గొని, అక్కడ నుంచి ఐక్యరాజ్య సమితి కార్యదర్శి శ్రీ హామర్షెల్డు న్యూఢిల్లీకి వెళ్తారు దారిలో కయిరో గూడ వెళ్ళనున్నట్టు శ్రీ హామర్షెల్డు నేడిక్కడ ప్రకటించారు.

రాజేశ్వర దయాళ్ స్వదేశాగమనం

న్యూఢిల్లీ, జూన్ 26

సమితి కార్యదర్శి ప్రత్యేక ప్రతినిధిగా కాంగోలో వ్యవహరించిన శ్రీ రాజేశ్వర దయాళ్ 1 జులై 1 తేదీకి న్యూఢిల్లీ చేరుకుంటారు. ఢిల్లీకి వచ్చిన తర్వాత తిరిగి కరాచీలో భారత హై కమీషనర్ పదవిలో చేరుతారు.

న్యూఢిల్లీ, జూన్ 26

బరోపాకు గోధుమల దిగుమతి గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం అధికంగానే ఉన్నదట అయితే 1959 60లోకంటె60-61లోగోధుమ పంట 30 లక్షల టన్నులు తగ్గిందంటున్నారు.

విషయంలో అరబ్ నాయకులెవరూ అమెరికా అధ్యక్షులు శ్రీ కెన్నెడీకి జవాబు ఎవరూ వ్రాయలేదు ఈ పాలస్తీనీ సమస్య అరబ్బులు సూత్రమే పరిష్కరించుకోవాలి ఇతరుల జోక్యంతో పనిలేదు. అని గూడా శ్రీ కాశీం ఉద్ఘాటించారు.

స్వాతంత్ర్య రక్షణకు కువాయిట్ దీక్ష

స్వాతంత్ర్యాన్ని ఎలాగైనా నిలబెట్టుకొని తీరతాను అని కువాయిట్ ప్రభుత్వం నేడు ప్రకటించింది కాంతికారుకు దేశాలన్నింటిలోనూ వ్యతిరేకంగా అందులోనూ ప్రత్యేకంగా ఇరాక్ దేశానికు వాయిట్‌ను బలవర్చాలని విజ్ఞప్తి చేసింది.

రూర్కెలా ఉక్కు కర్మాగారం

రోలింగుమిల్లుకు ప్రమాదం; 2 నెలలపని నిలుపుదల

కలకత్తా జూన్ 26

రూర్కెలా ఉక్కు కర్మాగారంలో జూన్ 17 వ రోలింగు మిలుకు ప్రమాదం వాటిలో పనిచేస్తుండినముక ఆ కర్మాగారంలో రెండునెలలవరకు పని నిలిపివేసినట్టు తెలుస్తున్నది

ఈ నిష్టం కాన్ని కోట్ల రూపాయలు ఉంటుందని అంచనావేశారు

ఈ కర్మాగారానికి కావలసిన యంత్ర సామగ్రిని సప్లయి చేసిన జర్మన్ కంపెనీని హిందూస్తాన్ స్టీల్ లిమిటెడ్ వారు హిందుస్తాన్ స్టీల్ లిమిటెడ్‌ను జర్మనీ కంపెనీవారు ఒకరిని ఒకరు నిందించుకొంటున్నారు

ఈ ప్రమాదానికి కారణమైన అంశాలను పరిశీలించ వలసినదిగా జర్మన్ నిపుణులను హిందూస్తాన్ స్టీల్ లిమిటెడ్ కోరినట్లు తెలుస్తున్నది.

తేయాకుపై పన్ను

కలకత్తా, జూన్ 25

తేయాకు మీద అన్ని రకాల పన్నులనూ తొలగించక పోయినటయితే ఎగుమతులు మరీ దెబ్బతింటాయని, బోర్డు అధ్యక్షులు శ్రీ యస్ యమ్. మెహతా, ఈ సంవత్సరోత్సవంలో ఉపన్యసిస్తూ అన్నారు

ఒరాన్, జూన్ 26

అల్జీరియా తిరుగుబాటు దారులు జరిపిన దాడులలో నిన్న ముగ్గురు మరణించారు. మరి ముగ్గురు గాయపడ్డారు.

బేగంపేటలో సచివాలయం: నగర స్థాయీసంఘ విముఖత

హైదరాబాదు, జూన్ 26

బేగంపేటలో ఆంధ్రప్రదేశ్ సచివాలయ భవనాలు నిర్మించాలనే ప్రభుత్వ ప్రతిపాదనను నగరపాలక సంఘ స్థాయీ సంఘం వ్యతిరేకించింది.

గత 23 తేది జరిగిన స్థాయీ సంఘపు సమావేశంలో యీ విషయమై ఒక తీర్మానం గూడా గావించారు

బేగంపేటలో సచివాలయం నెలకొల్పటం నగర ప్రజలకు ప్రయోజనకరం కాదనీ నగరాన్ని ఒక మూలకు విసిరేసినట్టుగా, ఒక మూల ప్రాంతం అభివృద్ధి చెందినా నగరంలో పలు ప్రాంతాలలో నివసించే ప్రభుత్వ సిబ్బందికి గూడా కాలాయిబ్బంది కలదనీ స్థాయీ సంఘం వారు తమ తీర్మానంలో పేర్కొన్నారు

ఇక ఈ స్థాయీ సంఘ తీర్మానాన్ని కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం ముందు ఉంచుతారు

కార్పొరేషన్ సమావేశం

కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం యీనెల శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ అధ్యక్షతన జరిగింది అదిలో ఉపాధ్యక్షులు అంజన్, డాక్టర్ లియస్ కృష్ణా భాపాపా మల్కారావు గారల మరణములకు సంతాపం ప్రకటిస్తూ తీర్మానం చేశారు

కార్పొరేషన్‌లో మూడింతకు పైగా సర్వేమ చేసిన డొమినియన్ కాండర్ అభివర్ధనను ట్రాన్స్‌ఫర్ చెయ్యాలని విజ్ఞప్తులను కోరుతూ శ్రీ అర్జీవప్ప ప్రసాద్ ప్రవేశపెట్టిన తీర్మానం 23 ఓటుతేడాతో ఓడిపోయింది.

దక్షిణాఫ్రికా పోలీసు అధికారి హత్య

పోర్టు ఎలిజబెత్ జూన్ 26

అధ్యక్షులు నివసించే బస్తీలోనే గుండా 50 మంది ఆఫ్రికనులు ఊరేగింపు జరుగుతుండగా ఆటకాయించిన జిల్లా పోలీసు అధికారి మేజర్ ఒలివ్ క్లీన్‌ను పొడిచి చంపారు.

ప్రెంచిరైతు విప్లవం

పారిస్, జూన్ 26

గత కొలది వారాలుగా ఫ్రాన్సులో ముఖ్యంగా బ్రిటాని రాష్ట్రాన్ని, ఊపివేస్తున్న 'రైతు విప్లవం' అగ్నియ ప్రాన్సు ప్రాంతాలకు వేగం విస్తరించింది

వ్యవసాయ పన్నుకి వ్యతిరేకంగా ఆ ప్రాంతాలలో వర్తకులు, రైతులు ప్రదర్శనలు జరిపారు రైతులు ట్రాక్టర్లు తోలుతూ రోడ్డు కిరువైపుల వరుస బాటల మీదుగా ప్రదర్శనలో పాల్గొన్నారు గ్రెనోబుల్ పట్టణంలో ఫ్రాన్సు ట్రాక్టరుకు ఎదురుగా ప్రదర్శకులు ప్రధాని జెనిలిక్ బొమ్మను అగ్నికి [illegible] వేశారు [illegible] పట్టణాలలో పెద్ద ప్రదర్శనలు జరిగాయి

ఉత్తరగడ దేర నివేదికలు [illegible] పోయినందున, తమ పంటకు తగ్గ పడిపోకుండా రక్షణ కల్పించాలని కోరుతూ రైతులు యీ తిరుగుబాటు ప్రదర్శనలు జరిపారని రాష్ట్ర అధికారులు మొట్ట మొదటగా వ్యక్తపరచారు. ప్రారంభించారు. నేడు పోయీ ప్రదర్శనోద్యమం 30 వ జిల్లా అగ్నియ ప్రాంతాలకు గూడా విస్తరించింది.

రాజకీయ పక్షాలతో ప్రమేయం నిషేధం

ప్రభుత్వ న్యాయవాదులకు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు ఆంధ్ర ప్రభుత్వ ఆదేశం

హైదరాబాదు, జూన్ 26

దేశంలోని ఏ రాజకీయ పక్షంతోనూ ప్రమేయం పెట్టుకోరాదని ప్రభుత్వ న్యాయ వాదులను పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం హెచ్చరించింది.

ప్రభుత్వ న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నగర పాలక సంస్థలకు జరిగిన సభలకు, పార్లమెంటుకు జరిగే ఎన్నికలలో పోటీ చేయరాదని ఏ రాజకీయాధ్యక్షుని లోనూ పాలొనరాదని ప్రభుత్వ ఉత్తర్వు స్పష్టీకరించింది.

వరంగల్లు నగర కాంగ్రెసు పార్టీకి శ్రీ ఉమారెడ్డి నాయకత్వం

ఉపనాయకుడుగా శ్రీసత్యనారాయణ ఎన్నిక

హైదరాబాదు, జూన్ 26

వరంగల్లు పురపాలక సంఘంలోని కాంగ్రెసు పార్టీ నాయకుడుగా శ్రీ పి. ఉమారెడ్డి నేడు ఎన్నికయ్యారు.

జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో జరిగిన మున్సిపల్ కాంగ్రెసు పార్టీ సమావేశములో రాష్ట్ర కాంగ్రెసు పరిశీలకుడుగ శ్రీ వి వి రాజేశ్వరరావు పాలొని, నాయక, ఉపనాయక ఎన్నికలు జరిపించారు.

పార్టీ సమావేశానంతరం శ్రీ రాజేశ్వరరావు పత్రికా ప్రతినిధులతో మాటాడుతూ పార్టీ నాయకుడుగా శ్రీ పి ఉమారెడ్డి, ఉపనాయకుడుగా శ్రీ ఏ సత్యనారాయణ ఎన్నికయ్యారని వారి పురపాలక సంఘ అధ్యక్ష ఉపాధ్యక్ష పదవులను కాంగ్రెసు అభ్యర్థులుగా ఉంటారని వ్యక్తపరిచారు.

ప్రభుత్వ రంగంలో గనుల త్రవ్వకం

బెంగళూరు జూన్ 26

ప్రభుత్వరంగంలో ఇనుము మాంగనీసు, క్రోమ్ ఇవ్వడం ఖనిజాల త్రవ్వకము జరపాలని 1957 నిర్ణయాన్ని అనుసరించి, మైసూరు ప్రభుత్వం 4060 చదరపు మైళ్ళ భూమిని (26 93 40) యికరాలు) యీ ఖనిజాల త్రవ్వకానికి కేటాయిస్తూ మైసూరు ప్రభుత్వం నేడు ఉత్తర్వు జేసింది.

ఆరోగ్య సుంకం

రానున్న శాసన సభలో చర్చ జరగగలదని శ్రీరాజు ప్రకటన

హైదరాబాదు, జూన్ 26

ఆరోగ్య పన్ను విధింపు పేరా నున్న శాసనసభా సమావేశంలో చర్చ స్థానని ఆంధ్ర నదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి జి రాజశేఖరు తున్నారు ఈ విధంగా సమాలయిన పనను రాష్ట్రంలోని జిల్లా పరిషత్తులకూ, పంచాయితీ సమితులకు అందజేస్తారట

ఆరోగ్య పన్ను విధింపు పథకం క్రింద గా లోడ కేంద్ర ఆరోగ్య నిలయ సంస్థ నూరించిందనీ దాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరపాలని అన్నారు ఇప్పటికే కొన్ని రాష్ట్రాలో ఈ పన్ను అమలులో ఉన్నదని శ్రీరాజు తెల్పుతిలాన్నారు.

పంచాంగం

మంగళవారం

27, జూన్ 1961

శ్రీప్రమాది సంవత్సర నిజ జ్యేష్ఠ శుద్ధ చతుర్దశి రాత్రి 9-16 వరకు జ్యేష్ఠ రాత్రి 3-35 వరకు. వర్జ్యం రాత్రి 3-49 మొదలు 5-16 వరకు.

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు మంది. ప్రతి మాలు విలకడ. మానె దినుసులుతేజి, మిర్చి, కొబ్బరి వింతపండుతేజి, బెల్లం, పసుపు నిలకడ, ధాన్యాలు అవరాలుతేజి.

రైతులకు:- వక్షత్రం మంచిది కాదు, అందు పనులుకు ఆటంకములు వచ్చును. నిత్యకృత్య వ్యవహారములు చూచు కొనుట మంచిది.

మంచి చెడ్డలు:- నిత్యకృత్య వ్యవహారాలు చూచు కొనుట మంచిది. వరకులు కొనుట, అమ్మట, విద్యా విషయిక ప్రయత్నాలకు అనుకూలము, కుటుంబ విషయాలకు, భాగస్తుల వంప్రదింపులకూ, సిరా ప్రిలాదాదేవీలకు, అగ్రిమెంట్లకూ, ప్రయాణాలకు, ఇల్లు మారుట కూ మంచిదికాదు.

అదృష్ట సంఖ్యలు:-

ఆంధ్ర భూమి

మంగళవారం, 27 జూన్ 1961

నదీజలాల పంపకం సమస్య

క్రిందటి ఆదివారం ఆంధ్రలోని కాంగ్రెసేతర పక్షాలవారు నదీజలాలదినం జరిపారు. రాజధానిలో ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటివిశ్వనాథంగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో గుల్జారీ కమిషను పరంగా ఆంధ్రులకు జరుగనున్న అన్యాయాన్ని ఐకమత్యంతో ప్రతిఘటించాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ గౌతులచ్చన్న, శ్రీ వై. వి. కృష్ణరావుగార్లు విజ్ఞప్తి చేశారు. అఖిలపక్ష కార్యాచరణ సంఘంవారు నియమించిన ఉపసంఘ[illegible]లు నిన్నటి నుంచీ గోదావరి జలాల [illegible]యోజనం పొందవలసిన ప్రాంతాలను సందర్శిస్తున్నారు. ఈ లోపునే గుల్జారీ కమిషను సభ్యులు విజయవాడ, ధవళేశ్వరం చూచి కృష్ణా, గోదావరీ ప్రవాహాలు గతయాభై, అరవై సంవత్సరాలుగా తీసిన లెఖ్ఖలనుపరిశీలించి బెంగుళూరు వెళ్ళారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1951 ఒడంబడిక సవరణ జరుగరాదని స్పష్టంచేసి శ్రీశైలం పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణాన్ని అనుమతించవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించింది. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి కూడా, 1951 ఒప్పందం, గుల్జారీ కమీషన్ విచారణలు ఎలావున్నా శ్రీశైలం పోచంపాడు ప్రాజెక్టులు ఆంధ్రకు అత్యంత ముఖ్యమైనవి గనుక వాటి నిర్మాణాన్ని అనుమతించాలని సూచించారు. శ్రీ సంజీవరెడ్డిగారి ప్రసంగాన్ని మహారాష్ట్ర, మైసూరు ముఖ్యమంత్రులు అపార్థం చేసుకుని శ్రీ సంజీవరెడ్డిగారు వెల్లడించిన అభిప్రాయాలు వ్యక్తిగతమైనవని అన్నారు.

నెలరోజులుగా ఈ గుల్జారీ కమీషను నియామకంపై విమర్శలు జరుగుతూవున్నా కేంద్ర మంత్రులు ఆంధ్రనాయకులకు లేఖలు వ్రాస్తున్న స్పష్టంగాని విషయాలు అనేకం వున్నవి. గుల్జారీ కమీషను నియామకంవల్ల ఆంధ్రకు జరగ్గల అన్యాయం ఏమిటి? 1951 ఒప్పందాన్ని గుల్జారీ కమీషన్ నివేదిక పర్యవసానంగా సవరించడం సాధ్యమా? 1951 ఒప్పందంలో నదీజలాల పంపకం ఏ విధంగా జరగాలో ఏ నిష్పత్తిలోజరగాలో కొన్ని సూత్రాలు నిర్ణయమైనవి. వాటిని మార్చే అధికారం, హక్కు, వాటికి సవరణలను ప్రతిపాదించేఅధికారం కేంద్ర ప్రభుత్వానికి గాని, గుల్జారీ కమిషన్‌కు గాని వున్నదా? ఈ నిష్పత్తి మార్పు కానంతవరకూ గుల్జారీ కమిషన్ ప్రతిపాదనలవల్ల ఆంధ్రకు అన్యాయం ఎలా జరుగుతుంది? ఎందరు ఎన్ని ప్రకటనలు చేసినా ఎందరు ఎన్ని ఉపన్యాసాలు చేసినా ఈ ప్రశ్నలకు సమాధానం లభించలేదు. ప్రధానమంత్రి గాని, కేంద్ర నీటి పారుదల శాఖా మంత్రిగాని 1951 ఒప్పందం ఏమైందో, ఏమవుతుందో స్పష్టం చేయలేదు. కృష్ణ, గోదావరి నదుల్లో ఎంతనీరు వినియోగానికి వస్తుందో విచారించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్ని కమిషన్లను నియమించినా, లభించే నీరు 1951 ఒప్పందంలో నిర్ణయమైన నిష్పత్తిలోనే పంపకం కావాలని కేంద్ర ప్రభుత్వం అంగీకరించితే ఏ రాష్ట్రానికి అన్యాయం జరక్క పోవచ్చును. ఆ నిష్పత్తినే మార్చివేయడానికి ప్రయత్నించితే ఆంధ్రకు అన్యాయం జరక్క తప్పదు. కనుకనే 1951 ఒప్పందం వుందో లేదో కేంద్ర ప్రభుత్వం ఖచ్చితంగా ప్రకటించాలని కోరవలసి వుంటుంది. కేవలం గుల్జారీ కమీషను విచారణ పల్లనే నష్టంరాదు. కాని విచారణానంతరం 1951 ఒప్పందంతో నిమితంలేకుండా సరికొత్త పద్ధతిలో గుల్జారీ కమిషన్ నివేదిక ప్రాతిపదికగా నదీజలాలను పంపకం చేయడానికి ప్రయత్నించితే ఆ ప్రయత్నాన్ని తీవ్రంగా ప్రతిఘటించకతప్పదు. 1951 ఒప్పందాన్ని వదిలివేసి సరికొత్తగా నదీజలాల పంపకం జరిగే ప్రమాదమే కవ్విస్తూవుంది. శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించినంత మాత్రాన ఆంధ్రులకు న్యాయంజరిగిందని భావించరాదు.

శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకు కేంద్ర మంత్రి ఆమోదాన్ని పొందడానికి గాక, 1951 ఒప్పందాన్ని నిలుపుకునేందుకే ప్రయత్నించవలసి వుంటుంది. కృష్ణా, గోదావరి నదుల్లో ఆంధ్రవాటా నిర్ణయమైతే, ప్రాజెక్టుల నిర్మాణానికి ఇతర అవరోధాలు వుండవు. తాత్కాలిక ప్రయోజనాల కోసరం కృష్ణ, గోదావరి నీటిపై ఆంధ్రకుగల హక్కులను వదులుకోరాదు. అందోళన ప్రాజెకుల కొరకుగాక, న్యాయమైన ఆంధ్ర వాటా కొరకు జరగడం అవసరం; ప్రయోజనకరం.

రక్తవిహీనులకు "ఆండ్రోజెక్ హార్మోన్"

సరియైన ఔషధమని బోస్టన్ వైద్యుల నిరయం

బోస్టన్, జూన్ 25

రక్తహీనులై పాలిపోయిన వారికి "ఆండ్రోజెన్" అనే "సెక్స్ హార్మోన్" ల ఔషధపేవ చేయించటం వల్ల ఆరోగ్యమబ్బుతుందని "అర్చివిస్ ఆఫ్ ఇంటర్నల్ మెడిసిన్" తెలియజేస్తున్నది.

బోస్టన్ నగరానికి చెందిన వైద్యశాస్త్ర పరిశోధకులు, డా. ఫ్రాంక్ గార్డనర్; డా. జేమ్స్ విన్‌జిల్ తమ విషయాన్ని వైద్య పత్రికలో ప్రకటించారు

ఎన్నికలు - అభ్యర్థులు

1962 జనరల్ ఎన్నికలు అవ్వాజే వస్తుమని పదిసిలలైనా లేవు. ఈ లోగానే కాంగ్రెసు అఖిల భారత అధ్యక్షులు - శ్రీ నీలం సంజీవరెడ్డి గారు ఆంధ్రదేశ పర్యటనను దాదాపు పూర్తిచేసారు. శ్రీ సంజీవరెడ్డిగారు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు అయిన 15 నెలలకు తిరిగి ఆంధ్ర దేశములో కాలు పెట్టడమూ అంటూ ఒక గొప్ప చెప్పుకోదగ్గ విషయమే. దీనికి శ్రీ అల్లూరి సత్యనారాయణ గారిని తనతో ఆంధ్ర పర్యటనలో పాల్గొనమని ఆహ్వానించి సందులకు అందుకు ఆయన ఇందు పూర్తి సహకారం చూపించినందులకు - ఆనందదాయకమే విరికితోడు శ్రీ వి. జి. రాజు, బ్రహ్మానందరెడ్డి గార్లు ఈ పర్యటనలో వారికి సహకరించడము అంటూ కూడ ఒక గొప్ప విషయమే.

అయితే, ఈ ఆంధ్ర పర్యటనలో మంత్రులు ఇచ్చిన గంభీర ఉపన్యాసాలు ప్రజలలో - గాని, పార్టీ వాయకులలోగాని ఎమైనా చైతన్యం కల్గించిందా అంటే - అప్రశ్న కేవలం పొడులకే వదలి వేయాలి.

ప్రజా స్వామ్య దృష్యా కాని వ్వండి, బాధ్యతీయత ప్రభుత్వ దృష్యా కానివ్వండి లేక ప్రజల పరిజ్ఞాన దృష్యా కానివ్వండి-ప్రజలలో ప్రచారం సాగించవలసిన అవసరం-దానికి అయిన అర్భాటాలు-హంగులవల కాంగ్రెసుపార్టీయొక్క బాధ్యత నేటితో సడిలిందా అంటే-లేదు.

దేశములో కావలసింది నేడు పార్టీయొక్క గొప్పతనంకాదు. అది కాంగ్రెసు పార్టీయే కానివ్వండి, సోషలిసు పార్టీయే కానివ్వండి, లేక మరి ఏవరకు మరియేపార్టీయైనా కానివ్వండి. ముఖ్యముగా కావలిసిందల్లా- ప్రభుత్వము - ప్రజల బాగోగులు కోరి వారితో సహకరించడమే. అయితే ఈ విధంగా సహకరించడానికి ప్రభుత్వం ఏవిధంగా సమాకరించాలి?

స్వాతంత్ర్య సంపాదనలో కాంగ్రెస్ పాత్ర

భారతదేశానికి స్వాతంత్ర్యము లభించి దాదాపుగా పదమూడు సంవత్సరాలు నిండినవే అయితే స్వాతంత్ర్యము సంపాదించుటలో కాంగ్రెసుదే అగ్రగణ్యపాత్ర. ఆనాడు పద్దపెద్ద నాయకులు ఉండుటంవల్ల-వారి శక్తి సామర్థ్యాలను ధైర్య సాహసాలను ధారపోసి దేశానికి జ్ఞానస్వాతంత్ర్యాన్ని సంపాదించగలిగారు. అప్పుడు దేశమే ఒక పార్టీ - దేశప్రజలే ఆ పార్టీకి నాయకులు, ఆ బలమైన పార్టీతో కాంగ్రెసు, ఆనాటి నుండి ఈ నాటి వరకు కాంగ్రెసు అంటే ఎక్కువ మంది ప్రజలలో అభిమానముగల వారుల్లారు. దానికి కార్యాక్రమం మొన్న జరిగిన "ఓరిస్సా" ఎన్నికలే. ఎప్పుడూ లేని మెజారిటీ ఈ నాడు కాంగ్రెసుకు అక్కడ లభించడము చెప్పుకో దగ్గినదే. దానికి కార్యాక్రమం మరొక చిన్న విషయం. జనరల్ ఎన్నికలలో ఎటువంటి అసమర్థ వ్యక్తి పోటీ చేసినా, కాంగ్రెసు తరపున - కాంగ్రెసు పార్టీయందు అభిమానం ఉన్న వ్యక్తులు ఆ పార్టీకి గీటువేసి తీరుతారు. నిజానికి ఇలాంటి అభ్యర్థులే నేడీ పార్లమెంటులోను - అసెంబ్లీలలోను ఎక్కువ మంది ఉన్నారు. ఓటర్లు పార్టీపిరట ఓట్లు వేస్తున్నారు గాని వ్యక్తులకుకాదు. దీనివల్ల ప్రజల పరిపాలనలో చాల లోటు కన్పిస్తుంది. నిజానికి, ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హతగల వ్యక్తులకు - పరియైన ధన సహాయం ఉండదు. ధనం ఉన్నవారికి అర్హత - పరిపాలనా విధానం అంటూ ఏమిటో తెలియదు. అయితే ఈ విధానానికి కారణం ఏమిటి అని ఆలోచిస్తే అది సమాజలో లంచగొండితనము-అవినీతి అనేవి రోజు రోజుకు అభివృద్ధి చెందటమే- ఇటి కారణాలకు దారి తీస్తుందని చెప్పవచ్చు. "అయిదు రూపాయలు ఇస్తే ఓటు ఇస్తా" అనే నినాదం ప్రజలలో నశించిపోవాలంటే- వారికి ఓటు అంటే ఏమిటో- ఓటుయొక్క ప్రాముఖ్యత, విశిష్టత అంటూ ఏమిటో తెలియాలి. ఈ విధంగా ఓటు హక్కు-దాని యొక్క ప్రాముఖ్యత తెలిసిన వాళ్ళు ప్రజలలో నూటికి ఎంత మంది ఉన్నారనేది ముందుగా మనం తెలుసుకోవాలి. దీనివల్ల ప్రజలలో నేడు ఎంత అవినీతి- లంచగొండితనం వ్యాపించిందో- తెలుస్తుంది. ఈ విధంగా అయితే కొన్నాళ్ళకు డబ్బు ఉన్నవాడిదేరాజ్యం అవుతుందేమో! ప్రజలలో ప్రజాపరిపాలన అనేది నశించిపోతుందేమో! ప్రజలలో నుంచి సరియైన నాయకులు ఎన్నుకొనకపోవడం, రాజ్యాంగచట్టం అనేది గమనించకపోవడం వరకు వస్తుందేమో! దీనికి ప్రజలలో చైతన్యం కావాలి.

సరియైనవారినే శాసనసభలకు ఎన్నుకోవాలి

ఓటు హక్కును గుర్తించాలి. సరియైన నాయకుని ఎన్నుకొని పార్లమెంటుకు అసెంబ్లీలకు పంపాలి. ఓటు విషయంలో మాత్రం లంచగొండితనం పూర్తిగా నశించి-ప్రజా శ్రేయస్సును కోరే వ్యక్తిని ఎన్నుకోవాలి. ధనంతో నిమిత్తం లేకుండా- అర్హులైన వారిని - శక్తిగల వారిని ఎన్నుకొనే శక్తి ప్రజలలో కల్పించాలి. ఈనాడు ఎన్నికల పోటీలలో పాల్గొనడానికి పార్టీ తరపున కొంత రుసుము చెల్లించవలసి వస్తుంది. అపై ప్రచారాలకు డబ్బు కావాలి. సజంగా, ప్రజలో సరియైన ఓటు హక్కు తెలిసినవారే వుంటే - ఈ వృధా ఖర్చులన్నీ ఎందుకు? అది కేవలం ధనాంధకారులు ప్రత్యేకంగా, వారి పేరుకొరకై నిలబడాలనుకొనేవారు, ప్రజల సహకారంతో నిమిత్తం లేకుండా - ఉండి ప్రవర్తించేవారి పని. వీరికి, ఏ విధంగాను, ప్రజల యొక్క అభిప్రాయాలతోను నిమిత్తం ఉండదు. పేరుగొప్ప - ఊరు దిబ్బ ప్రజలయొక్క కష్టసుఖాలను తెలుసుకోకుండా, కేవలం ధనం ఉండి ఎన్నికలలో పోటీచేసి గెలచి పార్లమెంటులోను అసెంబ్లీలోను నోరు మెదపలేని వ్యక్తులా? వాయకులు! అదియేనా? ప్రజా పరిపాలన? ఓట్లు సంపాదించి గెలిచే వరకేనా, ప్రజా ప్రభుత్వమనినాదాలు? పదవులలోకి వచ్చింతరువాత పేద ప్రజానీకాన్ని మరచిపోయే వాయకులు ఎందుకు? పరిపాలనా విషయాలన్ని తెలిసి సమర్థులైన నాయకుడు పైన ఉంటే దేనికి కావలసిందేమిటి? కేవలం ఎన్నికల రోజులో ఖదరు దుస్తులు-ఖద్దరు టోపి ధరించి-కాంగ్రెసును "బలపరచండి" అని నినాదాలు చేసే వ్యక్తులా, కాంగ్రెసు అభ్యర్థులు! స్వాతంత్ర్యమైన దేశములో తన బాధ్యతలను తెలుసుకోలేని వ్యక్తి దేశ శ్రేయస్సును కీర్తిని పోగొట్టిన వాడు అవుతాడు.

అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారి ఆంధ్ర పర్యటన యొక్క మూల పారాంశం ఇదే.

ప్రతి పౌరుడు దేశ నాయకుడే

మన దేశాన్ని రాజులు మహారాజులు పరిపాలించే రోజులు ఏనాడో పోయాయి. ప్రతి పౌరుడు దేశ నాయకుడే. పరిపాలనా విధానాన్ని ప్రజలే నిర్మించుకొన్నప్పుడు ఇంకా జ్ఞానసత్వం ఎక్కడవుంది. పూర్వం రాజులు, మహారాజుల కాలంలో అది తప్పే కానివ్వండి లేక నిజమే కానివ్వండి "వేలుపెట్టి చూపెడితే రాజ్యాంగ విధానంలో, ప్రవ్యక్తిని ఉరి తీసివేసేవారు. ఈ నాడు మన మహావిశాల స్వాతంత్ర్యదేశంలో ప్రతి భారత పౌరుడు రాజ్యాంగ చట్టములో తప్పొప్పులుచూపవచ్చు-అవసరమైతే సరిదిద్దవచ్చు. ఇటువంటి స్వాతంత్ర్యం మనకు లభించడం-ప్రతి భారత పౌరుడు గర్వించదగింది. ఇది అంతా కేవలం ప్రజాపరిపాలనపైనే ఆధారపడి యున్నది.

కాబట్టి రానున్న ఎన్నికలు-ఎన్నుకోవలసిన నాయకులు ప్రజలపొత్తు. నేడు భారతదేశం ఎదుర్కొనవలసిన సమస్యలు బాలా ఉన్నాయి. నేడు దేశంముందున్న అసలుప్రశ్న నిరుద్యోగము. ఐట్టలమిల్లులు స్థాపించిన కొద్దీ- వేతనాంద్రవని మూలపడ్డుంది. చెప్పలుకుబోతు కార్యాలు అధికమౌతూంటే, మాదిగవారికి వృత్తి లేకుండా పోతూంది వ్యవసాయ విధానములో ఆధునిక పద్ధతులు ప్రవేశింప జేయటంవల్ల - వ్యక్తి గతంగా కూలివని తగ్గిపోతూంది. ఈ విధంగా నిరుద్యోగ సమస్య నానాటికి పెరిగిపోతూంది. ఇంతేకాదు. భారత దేశానికి కాశ్మీరు సమస్య ఒక పెద్ద సమస్యగా ఏర్పడింది. అటు చైనావారు. వాళ్ళు కేవలం పన్నెండువేల చదరపుమైళ్ళు ఆక్రమించి యుద్ధానికి కాలు దువ్వుతున్నారు. ఇంతేకాదు. గోవా సమస్య కూడ ఒక కీలక సమస్యగానే ఉంది. దేశములో కరువులు - కాటకాలు ప్రతియేటా సంభవిస్తూనే యున్నాము. భాషా విషయక మనస్పర్థలు ఎక్కువై పోయాయి. ఈ సమస్యలన్ని గట్టు ఎక్కించాలి. అంటే నేడు దేశములో ఉత్తమ ప్రజాసేవకులు - కార్యదీక్షాపరులు ఉండటం ఎంతైనా శ్రేయస్కరం. గాంధేయ యుగంలో జీవించి, స్వాతంత్ర్య సమరములో పాల్గొన్న గొప్ప గొప్ప వీరులను అప్పుడే దేశం కోల్పోవుచున్నది. దీనికి అంతా కార్య - దీక్షాపరులు - త్యాగశీలురు అనుభవజ్ఞులు ముందుకు వచ్చి ప్రజాస్వామ్య పదతిన సామ్యవాద సమాజ నిర్మాణానికి దారి చూపవలసిన బాధ్యత ఎంతైనావుంది. వ్యక్తుల యొక్క క్షేమాన్ని కోరడమే సమాజవాదం యొక్క ప్రధాన ఉద్దేశ్యం స్వాతంత్ర్యము పొందిన తరువాత నవ సమాజ నిర్మాణంలో ప్రతి వ్యక్తి అభివృద్ధి చెందుటకు అవకాశాలు ఉన్నాయి.

దేశములో ప్రజాస్వామిక రాజ్యముకావాలి అంటే రానున్న ఎన్నికలలో సరియైన అభ్యర్థులను ఎన్నుకొనుట యందు మనమంతా చేయూత నిచ్చి, అవిరకాలములో దేశము పూర్వపు ఔన్నత్యము - విశిష్టత లభించిందకు సహకరించాలి. దీనికి ప్రతి భారతపౌరుడు ఒకనిర్మాణకర్త

రచన:

"శ్రీ చక్రధరరావు"

గుంటూరు మంచినీరు సరఫరా మురుగు పారుదల పథకాలు

కమీషనరు శ్రీ నరసింహస్వామి వివరణ

(వ్య. విలేఖరి)

గుంటూరు, జూన్ 26

గుంటూరు మునిసిపల్ కమీషనరు, స్పెషల్ ఆఫీసరు శ్రీ జి. నరసింహస్వామి పత్రికావిలేఖరుల గోష్ఠిలో మాటాడుచూ డ్రెయినేజి పథకం అమలు విషయంలో ప్రభుత్వపు పూచీతో మునిసిపాలిటీ రు. 25 లక్షలు అప్పుచేయనున్నారని 4 1/2శాతం వడ్డీచొప్పున ఈ అప్పును 10 సంవత్సరాలలో తీర్చాలనీ, ఇదిగాక ఏటా 8.5 లక్షల చొప్పున వాలుగు సంవత్సరాలు ప్రభుత్వానికి ఇవ్వాలనీ, ప్రస్తుతానికి రు. 20 లక్షలు డిపాజిటు చేయాలనీ, ఇలా వచ్చిన రు. 59 00 లక్షలతో డ్రెయినేజి పథకం మొదటిదశను ఆరంభం చేయవచ్చుననీ పని కూడా వెంటనే ప్రారంభించవచగలదనీ ఇదిమూడవ సంవత్సర ప్రణాళికలో (గుంటూరు నకు సంబంధించి) విశేషమని అన్నారు

మూడవ సంవత్సర ప్రణాళికలో మునిసిపల్ శుల్కు ఈ క్రింది పనులకు వాడబడుతుంది.

పంపులుతిని పొంతాలకు పంపులు వేయటానికి 1961 నుండి 1966 లోపల రు. 10 లక్షలు ఖర్చుపెట్టబడుతుంది. మంగళగిరిరోడ్డు, సాంబశివపేటలకు పైపులైను వేయబడినది నగరంలో ప్రతి ప్రాంతానికి ఈ ఐదు సంవత్సరాల కాలంలో నీటి కొళాయిలు వేయబడటానికి ఈ పథకం అవకాశం గల్పిస్తున్నది.

మ్యునిసిపల్ ఆఫీసు భవనాల నిర్మాణం ఇంకా రెండు సంవత్సరాలలో పూర్తి అవుతుంది. దీని మొత్తం ఎస్టిమేటు రు 3 లక్షలు.

నగరంలోని అవసరమైన ప్రాంతాలలో 1 లక్షరూపాయల వ్యయంతో పాకిదొడ్లు నిర్మింపబడతవి.

ఆనందపేట ప్రాంతంలో పాకివారి నిమిత్తం 5 బ్లాకుల ఇండు రు. 50 వేలతో నిర్మింపబడతవి.

లక్ష రూపాయల వ్యయంతో రోడు ఊడ్చేవారికి గృహవసతి ఏర్పాటు చేయబడుతుంది.

మాతాశిశు కేంద్రాలు నిర్మించటానికి స్థలాలు కొనటానికి, భవనాలు నిర్మించటానికి ఈ ప్రణాళికాకాలం మొత్తంమీద రు. 50 వేలు ఖర్చు పెట్టబడుతుంది.

ఆయుర్వేద ఆసుపత్రులు నిర్మించటానికి రు. 50 వేలు వ్యయమవుతుంది.

రోడ ప్రక్కలనుండి తొలగించబడిన వారికి చిన్నచిన్న గృహాలను ఏర్పాటు చేయటానికి 1 లక్ష రూపాయలు ఖర్చుపెట్టబడుతుంది.

వీధులు దొరకటం ఇబ్బందిగా ఉన్నది. కాని త్వరలోనే కొరిటిపాడు వెంకట్రావునగర్ చుట్టు గుంటపానేంతంలో మొత్తం 30 ఎకరాలు భూమి స్వాధీనంచేసికొనబడనున్నది. ఇతర చోట్లు వసం చేసికోవటానికి కొన్ని ప్రతిపాదనలు తయారగుచున్నవి. నగరంలోను, నగరం చుట్టుప్రక్కల రోడ్డుమీదగల కార్మికులకే - ఎక్కువభాగం - ఈ గృహవసతి ఏర్పాటు కాగలదు.

ట్రాఫిక్ బలిండ్లను తీర్చి దిద్దటానికి ఈ ఐదు సంవత్సరాల కాలంలోను 1 లక్ష రూపాయలు ఖర్చు కాగలదు

కాలిలవారికి దోబీఖానాలు అయా చెరువుల వద్ద వసతులు కల్పించటానికి రు. 1,50,000 ఖర్చు అవుతుంది మొత్తం వెయ్యి దోబీఖానాలు నిర్మింపబడుతవి. వ్యక్తిగతం 146 పూర్తి అయినవి.

ప్రభుత్వ గ్యారంటీలవల, మునిసిపల్ నిధుల వలన మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో అమలు జరుగనున్న కార్యక్రమాలివివరాలు.

రు 2 లక్షలు వ్యయంతో ఎలిమెంటరీ పాఠశాలలకు నూతన భవనాలను సమకరించటం భవనాలను నిర్మించటం జరుగుతుంది. పొత్తూరివారి తోటలో రు 17 వేల వ్యయంతో చక్కని భవనం పూర్తి అయింది.

మ్యునిసిపాలిటి క్రింద గల 30 ప్రాథమిక పాఠశాలలోను 23 స్కూళ్ళు అద్దె భవనాల్లో ఉన్నవి ఏటా 10 వేల రూపాయలు తన అద్దె క్రింద మ్యునిసిపాలిటికి ఖర్చవుచున్నది.

మ్యునిసిపాలిటి మూడు సెకండరీ స్కూళ్ళను నిరహిస్తున్నది. వీనిలో రెండు ప్రయివేటు భవనాలలో ఉన్నవి. అగ్రహారంలోని మిడిల్ స్కూలు వకు స్వంత భవనాన్ని నిర్మించాలనే ప్రతిపాదన ఒకటి గలదు. నగరం పాలెంలోని మిడిల్ స్కూలునకు కొంత స్థలం సేకరించి, వస్తుతానికి తాత్కాలిక భవనాలనయినా ఏర్పాటు చేయాలని మ్యునిసిపాలిటి భావిస్తున్నది. కొత్త పేటలోగల సెకండరీ స్కూలులో అదనంగా భవన నిర్మాణంగా వించి, ఇంకను ఎక్కువ మంది పిల్లలను వసతి గల్గించాలని మ్యునిసిపాలిటి ఉద్దేశిస్తున్నది.

కేవలం ప్రభుత్వపు అప్పులతోనే మూడవ ప్రణాళిక కాలంలో జరువనున్న కార్యక్రమాల వివరాలు;

మ్యునిసిపల్ డ్రెయినేజి పథకానికి సంబంధించిన మొదటిదశ నిర్మాణానికి రు. 50 99 లక్షలు కావాలి. ఈ మొత్తంలో రు. 20 లక్షలు డిపాజిటు చేయబడింది. దానితో మ్యునిసిపాలిటి పని ఆరంభిస్తుంది. ఇదిగాక ప్రభుత్వ గ్యారంటితో 4 1/2 శాతం వడ్డీ చొప్పున రు 25 లక్షలు మ్యునిసిపాలిటి అప్పుచేస్తుంది. దాన్ని 10 సంవత్సరాలలో తీర్చాలి. ఇది రెండూ అలా ఉంటగా ఏటా రు 8.5 లక్షల చొప్పున ప్రభుత్వానికి నాలుగు సంవత్సరాలపాటు కంట్రిబ్యూషను ఇవ్వాలి. మొత్తంమీద ఎలాగయితే వేందళాద్రాల తరబడి కలలు గంటున్న డ్రెయినేజి పథకం ఈ ప్రణాళికాకాలంలో ఆరంభం కానున్నది. రు 6 లక్షల వ్యయంతో మ్యునిసిపల్ మార్కెట్టు నిర్మింపబడుతుంది

స్వరాజ్య మైదానానికి అనుకొని లక్షరూపాయల వ్యయంతో పావులు కట్టబడుతవి.

నీటి సరఫరా డ్రెయినేజి పథకం వలన ఏటా రు 8.5 లక్షలు వస్తుంది ఇందులో నుండి రు 2 లక్షలు

Sri Venkateswara Varsity Exam. Results

The following is the provisional list of Register Numbers of successful candidates at the Three-Year Degree B.A., B.Sc., and B.Com., Examinations held in April, 1961

B.A., BSc & B.Com.

PART — I.

FIRST CLASS

Nil.

SECOND CLASS

272 526 40 41 93 661 78 791 983 1176 1296 1303 1429 1589 1643 1903 16 46 47 2041 76 2278 79 and 2327.

THIRD CLASS

94.
107 14 to 16 18 22 26 to 28 30 31 37 to 39 41 46 48 53.
273 78 79 82 to 84 89 93 96 97.
301 02 04 to 08 10 11 13 to 16 19 21 24 to 27 31 to 34 44 to 46 48 50 52 57 59 63 67 71 72 74 76 78 83 84 86 91 93 95 97.
400 09 12 14 15 17 20 to 22 24 to 26 30 31 33 71 74 77 78 81.
518 21 24 25 28 29 35 36 38 39 42 to 44 79 84 87 91 92 94 to 96.
644 to 46 48 50 to 52 60 62 64 to 71 75 77 79 to 83 87 to 90 92 to 97.
701 to 04 08 11 13 to 15 20 to 22 24 27 31 34 36 38 to 40 60 82 83 86 88 to 90 94 96 to 801.
804 to 07 09 to 12 15 to 19 21 29 33 35 37.
926 27 31 33 36 38 41 43 46 51 to 54 57 to 59 66 71 74 77 78 80 82 86.
1016 18 23 24 27 to 29.
1101 to 04 06 07 12 13 19 to 21 24 26 34 35 37 44 49 51 53 57 61 to 63 70 71 78 80 to 86 88 89 91.
1220 28 81 83 84 87 89 91 93 to 95 97 98.
1301 02 04 77 83 84 86.
1410 13 14 16 18 to 21 24 25 27 28 30.
1573 76 77 83 90 97.
1605 to 07 10 14 18 31 to 35 37 41 42 48 50 52 56 57 59 61 68 72 77 79 89 91 95.
1733 42 43 45 52 54 55 57 62 to 66 71 to 77 79 to 81.
1821 to 23 25 27 32 33 36 37 39 41 44 45 49 to 52 54 64 65 68 to 70 99.
1901 02 04 05 10 11 13 49 51 55 56 58 60 61 63 73 76 78.
2040 42 47 to 55 58 to 62 64 66 69 to 71 74 75 77 to 82 84 to 87 89 to 97.
2115 16 19 21 25 27 30 32 33 72 74 76 77 79 81 82 85 92 to 94 96 97.
2201 02 06 12 15 19 77 84 87 88 92 94 96.
2300 02 04 07 08 14 17 18 21 22 25 26 and 28.

EARNED EXEMPTION IN PART I (A) — ENGLISH

26 28 31 77 92.
104 09 13 17 34 35 43 58 60 2-8 87 88 91 92.
312 20 30 36 64 66 79 82 85 90 94 98.
401 04 to 07 69 79.
520 31.
653 74 85.
706 23 35 70 87.
813 40 46.
922 25 28 30 32 34 39 55 88 90 94.
1003 10 22 44 63.
1110 25 31 33 47 54 58 60 65 67 69 73 75.
1277 78 80 82 85 88.
1322 82 85 92.
1409 11 65 68 73 75 76 78.
1575 78 88 98.
1602 13 20 22 60 65 70 71 73 81 86 92.
1748 49 51 67 69 82.
1828 30 31 40 57 58 60 61 90 94.
1907 14 15 25 33 34 48 50 57.
2056 57 83 98.
2117 26 44 46 68.
2213 23 31 89 90.
2310 13 23 and 24.

EARNED EXEMPTION IN PART I (B) — ANOTHER LANGUAGE

2 30 35 77 93 96.
104 13 21 29 34 50 51 54 to 56 59.
286 88 91 94 95.
303 17 20 22 35 36 38 39 42 49 51 53 55 56 58 62 65 66 75 79 80 82 87 89 90 92 04 06.
402 05 10 11 18 19 23 27 to 29 34 72 75 76 79 80 83 85.
537 46 49 50 53 to 55 83 86 90.
647 49 54 57 59 73 76 85 91 99.
705 16 32 92.
802 03.
925 29 42 44 45 47 48 50 61 64 65 68 72 76 79.
1026 60.
1110 11 14 15 17 22 32 40 43 50 52 54 56 60 65 79 87 90.
1244 64 79 99.
1307 15 23 70 72 76 78 80 81.
1412 22 23 26 32 68 80 81.
1575 80 81 84 95.
1601 04 16 20 21 27 29 39 49 53 55 62 74 75 80 to 82 85 94.
1734 to 36 38 41 44 53 56 61 70 83.
1820 26 38 40 43 57 66 71.
1900 57 59 64 65.
2045 46 65 67 88.
2113 28 29 34 35 49 80 95.
2220 25 26 33 34 80 and 81.

EARNED EXEMPTION IN PART I (C) — GENERAL EDUCATION

4 30 39 93 96.
100 to 02 05 09 10 17 19 to 21 23 25 32 33 35 36 43 to 45 51 59 91 92.
214 15 56 86 94.
317 22 23 43 53 56 62 64 68 81 85 96.
401 10 11 13 16 23 38 39 44 45 47 70 72 76 80 83 88 92 93 95 96.
519 20 30 31 33 34 37 46 51 [illegible] 36.
[illegible] 38 47 49 53 54 59 [illegible] 76 84 86 99.
700 05 to 07 10 25 26 35 80 81 87.
803 08 13 30 49 to 53.
929 32 34 42 44 48 50 55 61 to 63 65 67 72 76 79 88.
1000 45 60 62 69 70.
1108 09 11 14 17 23 32 42 45 52 67 69 73 75 77 79.
1221 27 65 66 75 77 78 79 82 85 88 92.
1331 32 66 71 72 82 85 87 to 89.
1407 09 11 15 17 23 34 49 51 65 67 85 to 87.
1544 81 84 86 to 88 92 94 95 98.
1601 02 04 11 16 17 19 22 24 25 36 39 47 49 53 55 60 65 71 74 78 82 85 92 93.
1721 34 36 44 46 to 48 50 51 53 56 59 61 67 68 70 84.
1801 to 03 26 28 30 31 43 47 48 53 61 to 63 72 74 89.
1900 14 15 35 45 48 50 59 64 68 75 77.
2043 45 46 56 57 65 67 68 72 83 88.
2113 17 23 24 26 28 29 31 35 36 41 42 53 80 84 89 95.
2200 13 21 24 to 27 36 to 38 40 42 43 80 85 89 90.
2301 10 12 13 24 and 29.

The results of the candidates with register numbers 91 98 106 08 42 49 52 328 29 60 70 99 473 82 585 655 58 63 72 712 33 95 814 20 38 940 56 69 70 81 1017 20 1138 41 46 48 72 92 1212 to 19 22 to 26 29 to 37 1403 1574 79 85 91 93 96 1603 08 09 23 28 30 46 51 54 63 66 69 1737 1834 55 67 1908 09 12 17 52 54 62 74 2044 63 73 2122 73 75 83 86 to 88 90 91 98 2203 to 05 07 to 11 14 16 17 82 83 86 91 93 95 99 2303 05 06 09 11 15 16

అస్సాం ప్రభుత్వంపై అర్థరహిత ఆరోపణలు

(o)

నిరాధారాలని, నిందాపూర్వకాలని ముఖ్య మంత్రి శ్రీ చాలిహా ప్రకటన

షిల్లాంగ్, జూన్ 26

"అస్సాం మంత్రులూ, పోలీస్ ప్రధాన అధికార్లపై అసంబద్ధమైన, అర్థరహితమైన ఆరోపణలు జరిగినవి." అని అస్సాం ముఖ్య మంత్రి శ్రీ సి. పి. చాలిహా విచారం వ్యక్తీకరించారు.

ఇటీవల జరిగిన కచారు జిల్లా సంఘటనలలో వ్యవసాయ మంత్రి శ్రీ మొఇమ్మద్ హాకీ చౌదరి, పోలీసు ఇన్స్పెక్టరు జనరలు శ్రీ హైదరు హుస్సేన్‌లపై కొన్ని పత్రికలలో ప్రకటింపబడిన అభియోగాలను "కావాలనిచేసే ఆధార రహితమైన పక్షపాత యుతమైన, దుష్ప్రచారాలు"గా అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బిమల్ ప్రసాద్ చాలిహా నిన్న ఇక్కడ అభివర్ణించారు.

అస్సాం ప్రభుత్వంపైన మంత్రులపైన, ఉద్యోగులపైన దుష్ప్రచారానికి ఇటువంటి ప్రకటనలు చేస్తున్నట్లుగా కనిపిస్తోందని పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ చాలిహా అన్నారు.

భాషా వివాదంలో శ్రీ శాస్త్రి సూచించిన పథకాన్ని అంగీకరించవలసిందిగా పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి డాక్టరు బి. సి. రాయ్ కచార్ నాయకులకు సలహా ఇవ్వవచ్చని ఒకవర్గానికు సమాధానంగా అన్నారు.

"ఈ విషయంలో డాక్టరు రాయ్ ప్రేమేయం ఏమన్నా వహోయకారిగా ఉంటుందా" అని విలేఖరులు అడిగిన ప్రశ్నకు ముఖ్య మంత్రి సమాధాన మివ్వలేదు.

డాక్టరు రాయ్ కాంగ్రెసు నాయకులను కలవకుండటానికి తనకు ఎట్టి అభ్యంతరం లేదని శ్రీ చాలిహా అన్నారు.

కచారు నాయకులను కలవటంలో డాక్టరు రాయ్ అభిప్రాయం వారితో పరిచయం లేని కారణంగా తనకు అవగతం కావటం లేదని మరొక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

శ్రీ శాస్త్రి సూచించిన విధంగా ప్రభుత్వ నిర్ణయాలకు విరుద్ధం కాని పరయిన సలహాలను స్వీకరించటానికి అస్సాం ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కచారు సంగ్రామ పరిషత్తు నాయకుల సమాలోచనల శ్రీ శాస్త్రి వారు ఉమ్మడిగా హామీ ఇవ్వకపోవటం గురించి శ్రీ చాలిహా విలేఖరుల ప్రశ్నలకు సమాధానా లిచ్చారు.

కచార్ జిల్లాలో ఒక నిర్దిష్టమయిన మహాకుమ పరిషత్తువారి కోరికకనుగుణంగా అధికార భాషా చట్టంలోని ఒక జాబును జతిసివేయటానికి ప్రభుత్వం నిర్ణయించివదనీ, ఆ క్లాజును తొలగిస్తుందని కూడా శ్రీ చాలిహా మరొక ప్రశ్నకు గట్టిగా సమాధాన మిచ్చారు.

కచార్ సంగ్రామ పరిషత్ అధ్యక్షుడు శ్రీ అబ్దుర్ లతీఫ్ హుసేన్ చౌదరి చేసిన రాజీనామా తనకు చేరిందని ముఖ్యమంత్రి అన్నారు.

అస్సాంభాషా సమస్య పరిష్కార మార్గం

(o)

కానేమీ సూచించలేనని శ్రీ బి.సి. రాయ్ ప్రకటన

కలకత్తా, జూన్ 26

"అస్సాం అధికార భాషా సమస్యా పరిష్కారానికి కానే సూత్రాన్ని కచార్ సంగ్రామ్ పరిషత్‌కు సూచించలేదని" పశ్చిమ వంగ రాష్ట్ర ప్రధానమంత్రి శ్రీ బి.సి. రాయ్ నేడు పత్రికా ప్రతినిధులకు తెలియచేశారు.

వారింకా యిలా అన్నారు:

"నేనిమధ్య బహుభాషా రాష్ట్రాలనొకటి ఏర్పాటు చేయవలసిన సూచించాను. ఒక్క అస్సాం విషయంలోనేకాదు దేశంలోని అన్నిరాష్ట్రాలను గురించినా అభిప్రాయాన్ని వెలడించాను. ఎన్నికల సాధారణ ఎన్నికల అనంతరం ఈ పథకం అమలులోకి రావచ్చు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్రం చర్చించిన తదుపరి ఈ పథకంపై బహుశా ఒక నిర్ణయం జరగవచ్చునేమో.

పశ్చిమ బెంగాల్ విషయం ప్రస్తావిస్తూ శ్రీ రాయ్ యిలా తెలియజేశారు: "మాతాష్ట్రంలో ఇంగ్లీషు, హిందీ, బెంగాలీ, సంస్కృతాలను ఉన్నత పాఠశాలలో నిర్బంధంగా బోధించాలని కొద్ది రోజులలోనే ఉత్తర్వులు జారీ అవుతాయి.

శ్రీ రాయ్ యింకా యిలా తెలిపారు: "కచార్ సంగ్రామ్ పరిషత్ నాయకులు ఢిల్లీకి వెళ్ళముందుగా నన్ను కలిసి బాషావివాదంపై చర్చించారు. తదుపరి ఢిల్లీలో హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రితో చర్చలు సాగిస్తారు.

శ్రీ చెన్నారెడ్డి కృతజ్ఞతలు

హైదరాబాదు, జూన్ 26

డాక్టరు యం. చెన్నారెడ్డి తమకు మారుడు కృష్ణ అకాలమృత్యు వాతబడిన సందర్భంగా సానుభూతి తెలిపిన మిత్రులందరికీ కృతజ్ఞత తెలుపుతూ, "మీ అందరి సానుభావ సంతావ. సాంత్వనలే మాకు ధైర్య మిచ్చాయి అన్నారు. నిజాం కళాశాలలో అధ్యాపక, విద్యార్థి బృందానికీ, మామీపేట నమితికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

శ్రీ చెన్నారెడ్డి ప్రస్తుతం ఉంటున్న ఇంటిని 14 ఆగస్టువరకూ విడిచిపెట్టవలసి వచ్చింది. అంతవరకూ ఆయన తన నియోజక వర్గంలోను ఇతర ప్రాంతాలలోనూ పర్యటిస్తారు.

నాగజాతి పట్ల భారతప్రభుత్వ ఔదార్యం

భారత డెప్యూటీ హైకమీషనర్ వివరణ

లండన్, జూన్ 26

నాగ ప్రాంతానికి సర్వాధికారాలనూ ఇచ్చి వారి ప్రత్యేకతను బాగా ఔదార్యాన్ని భారతప్రభుత్వం ప్రకటించిందని, లండన్‌లోని భారత డెప్యూటీ హైకమీషనర్ శ్రీ కాల్ అన్నారు.

నాగజాతుల అభివృద్ధికి, ఆ ప్రాంత వికాసానికి ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నదనీ, కొందరు దుర్బోధలు కారణంగా నాగజాతివారు కొందరు తిరుగుబాటుచేసినా త్వరలోనే వారు ప్రజాతంత్రానికి రాగలరనీ అన్నారు.

తాయ్‌లాండుకు భారత మార్కెట్

కోడి, బాతు గ్రుడ్లు ఎగుమతి విస్తారంగా జరిగే సూచన

బాంకాక్, జూన్ 26

కోడి, బాతుగ్రుడు భారతదేశానికి తాయిలాండు విస్తారంగా ఎగుమతి చేయనున్నదని తాయ్ అంతర్జాతీయ విమానయాన సంఘం తెలియజేస్తున్నది. ఈ ఎగుమతి విమానాలద్వారా జరుగుతుందట.

తాయ్‌లాండులోని కోళ్ళ పెంపక సహకార సంఘాలు ఈ గ్రుడ్లను విరివిగా సేకరించుతాయట.

ధరలు పడిపోవటం వల్ల ఈ మధ్య గ్రుడ్ల ఎగుమతి బాగా తగ్గిపోయిందట. కాని భారత మార్కెట్ లభించటంవల్ల పరిస్థితి మెరుగు పడవచ్చునని ఈ సహకార సంఘాల వారు అభిప్రాయం ప్రకటిస్తున్నారు. (నాఫెన్)

మాజీ సైనికులకు ఉద్యోగావకాశాలు

హైదరాబాద్, జూన్ 26

ఎస్. సి. పి., ఏ. సి. పి. దళాలు శీఘ్ర నిర్మాణంలో నియమించడానికి గాను చాలా మంది మాజీ జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్లు (నుబేదార్లు - జమేదార్లు) నాన్ కమిషన్డ్ ఆఫీసర్ల- (హవాలార్-) అవసరం వుంది.

1. మాజీ జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్లు దరఖాస్తు ఇచ్చే తేదికి నిడుదలై 8 సంవత్సరాలు దాటకుండా వుండాలి అలాగే నాన్‌కమిషన్డ్ ఆఫీసర్లు విడుదలై 5 సంవత్సరాలు మించకుండా ఉండాలి.

2. వయః పరిమితి:. జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్లయితే 48 సంవత్సరాలకు లోపువుండాలి నాన్‌కమిషన్డ్ ఆఫీసర్లయితే 42 సంవత్సరాలకు లోపువుండాలి. ఇతర రాంకులలో వారి వయస్సు 42 సంవత్సరాలకు మించకుండా వుండాలి.

3. డిశ్చార్జి చేసిన సమయంలో వత్తిపర్తన గలిగిన వారై ఉండాలి

తిరిగి ఉద్యోగం చేయదలిచిన మాజీ సైనికులు, ఒకవేళ వారు పైన పేర్కొన్న షరతుల ననుసరించి అర్హులైనటయితే, హైదరాబాదు సైఫాబాదులోని జిల్లా సైనిక, నావిక వైమానికుల బోర్డు కార్యదర్శినిగానో లేదా సికింద్రాబాదు, క్లబ్‌రోడ్డులోని రిక్రూటింగ్ ఆఫీసరును గాని ఆఫీసులు పనిచేసే ఏదైనా రోజునవెళ్ళి కలువవచ్చును. ఆ సమయంలో వారు తమ వెంట మిలిటరీ డిశ్చార్జి సర్టిఫికెట్లనూ తదితర సర్టిఫికెట్లను తీసుకొని వెళ్ళవలెను.

రు.75 లక్షలతో హైడ్రో విద్యుత్ ప్రాజెక్టు

ఉత్తరప్రదేశ్‌లో నిర్మించనున్నారట

న్యూఢిల్లీ, జూన్ 26

రు 75 లక్షల వ్యయంతో బ్రహ్మాండమైన హైడ్రో - విద్యుత్ ప్రాజెక్టును ఉత్తర ప్రదేశ్ ఉత్తరఖండ్ విభాగంలో నెలకొల్పాలని భారత ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలుస్తోంది.

1 1/2 సం॥ అ క్రితమే ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన సర్వే పూర్తి అయిందట.

ఈ ప్రాజెక్టును టపాబన్ - గులబ కోటి పథకంగా పేరొందింది. 250 అడుగుల ఎత్తున చుర్మీ వద్దనున్న ధవళ గంగనుండి నీటిదారిమళ్ళించి హైడ్రో విద్యుదుత్పత్తి సాగించాలన్నదే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం అని అన్నారు శ్రీ మీనన్.

జెనీవాలో ముగ్గురు రాకుమారులను కలుసుకొంటానన్నారు.

లండన్ నుండి ఇక్కడికి కొద్ది గంటల ముందుగా వచ్చిన బ్రిటిష్ రాయబారి పాల్‌గోరెబూత్, తదితర రక్షణశాఖ అధికారులు శ్రీ మీనన్‌కు విమానాశ్రయంలో వీడ్కోలిచ్చారు.

నగరశివార్లలో అస్పృశ్యతా నివారణ

భారతసేవాశ్రమ సంఘం అధ్వర్యాన ప్రచారం

హైదరాబాద్, జూన్ 26

నగరశివార్లలో అస్పృశ్యతా నివారణకు స్థానిక భారత సేవాశ్రమ సంఘంవారు ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. జూన్ 24, 25 తేదులలో అల్వాల్, వెంకటాపురంలలో రెండు బహిరంగ సభలు ఏర్పాటు చేశారు. ఆ సభలలో డాక్టర్ లక్ష్మీనరసయ్య, రాజారావు, స్వామి శ్రీ అద్వైతానంద గారలు ప్రసంగించారు. బషీరుద్దీన్ అహమ్మద్, యల్. సుబ్బయ్య, గజరాజ్ శ్రీమతి తత్వరీదేవి గారలు కూడా సభలలో ప్రసంగించారు. సభల అనంతరం "రామాయణం"పై మ్యూజిక్ లాంటర్న్‌లో చిత్రప్రదర్శనము గూడా జరిగింది.

సర్వభారత వాచనాలయం

నూతనంగా నల్గురు సభ్యుల నియామకం

హైదరాబాదు, జూన్ 26

సర్వ భారత వాచనాలయం కార్యనిర్వాహణ సంఘం గత 22తేది సమావేశమై, కొత్తగా సురో నలుగురిని కార్యవర్గంలోకి తీసుకోడానికి నిర్ణయించారు. ఈ నిర్ణయం ప్రకాశం శ్రీ వెంకటేశ్వరరావు, ఆర్. జి. నరేంద్రనాయకుడు, జి. వి. శివారెడ్డి గారలను సంక్రమిత సభ్యులలో నించి కార్యవర్గముకు నామినేట్ చేశారు. సాధారణ సభ్యులలో నించి దాట్లోవ్యక్తిని నామినేట్ చేస్తారు.

వాచనాలయం ద్విశతిసం వార్షిక పంచిక 'జ్ఞానజ్యోతి'ను సెప్టెంబర్‌లో ప్రచురించుటకు నిర్ణయించారు.

యుద్ధ విమానప్రయోగం అనంతరం: వైమానికుడు జాన్, ఇంజనీర్ డాక్టర్ పర్‌టాంకులను ఆనందోత్సాహంతో పైకెత్తుతున్న దృశ్యం

లావోస్‌పై ఒప్పందం అసాధ్యంకాదు

(o)

బొంబాయిలో శ్రీ మీనన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జూన్ 26

"శాంతి కావాలనే అభిలాష ఉంటే, ఒప్పందం ఎందుకు సాధ్యంకాదో నాకు బోధపడటంలేదు." అని లావోస్ సమస్యపై శ్రీ మీనన్ వ్యాఖ్యానించారు. బొంబాయి మీదుగా శ్రీ మీనన్ జెనీవాకు బయలుదేరి వెళ్లుతూ పై విధంగా వ్యాఖ్యానించారు.

ఇదంతా ఇంకా ప్రాథమిక దశలో ఉందనీ, ముగ్గురు రాకుమారులు ఒప్పందానికి రావడం హర్షించదగిన అంశమనీ, సమావేశంలో యీ ఒప్పందానికి కావలసిన మిగిలిన హంగులన్నీ పూర్తి కాగలవని, శ్రీ మీనన్ అన్నారు.

అయితే ఇదంతా అనేక దేశాలపైన, ముఖ్యంగా సహ అధ్యక్షులైన బ్రిటన్, రష్యాలపై ఎక్కువగా ఆధారపడి ఉందన్నారు.

ఈ సమావేశం అంతుపంతు లేకుండా కొనసాగటమేనా లేక దానికి తుది అనేది ఏదైనా ఉన్నదా అని ప్రశ్నించగా "ఇది అంతుపంతు లేకుండా కొనసాగుతున్న మాట నిజమే. అయితే, శాంతి కావాలనే అభిలాష ఉంటే, ఆ వాంఛ వాస్తవరూపం దాలిస్తుంది. ఒప్పందం ఎందుకు సాధ్యంకాదు? అని అన్నారు శ్రీ మీనన్.

జెనీవాలో ముగ్గురు రాకుమారులను కలుసుకొంటానన్నారు.

లండన్ నుండి ఇక్కడికి కొద్ది గంటల ముందుగా వచ్చిన బ్రిటిష్ రాయబారి పాల్‌గోరెబూత్, తదితర రక్షణశాఖ అధికారులు శ్రీ మీనన్‌కు విమానాశ్రయంలో వీడ్కోలిచ్చారు.

ఉత్తర రొడీషియా రాజ్యాంగం

నేడో రేపో మాక్లీడ్‌చే ప్రకటన

లండన్, జూన్ 26

వివాద గ్రస్తమైన ఉత్తర రొడీషియా రాజ్యాంగంపై బ్రిటిష్ ప్రభుత్వం నిన్న తుదినిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

వలస ప్రాంతాల కార్యదర్శి శ్రీ ఇయాన్ మాక్లీడ్ ఇవాళ్ రేపట్లో పార్లమెంటులో తన ప్రకటన చేయవచ్చు.

అయితే యీ ప్రకటనలు అటు ఆఫ్రికా వర్గాలకు గాని లేక ఇటు యూరపియన్ వర్గాలకు గాని పరితృప్తి నివ్వక పోవచ్చు అభిజ్ఞ వర్గాలలో అభిప్రాయ పడుతున్నారు.

రాయ్ వెలన్‌స్కీ ఫెడరల్ పార్టీలో ప్రముఖుడు, రొడీషియా వ్యాయశాఖామంత్రి అయిన జూలియన్ ఫ్రిన్ ఫీల్డ్ తన సలహాదార్లతో నిన్న మళ్ళీ సంప్రదింపులు జరిపాడు. ఫెడరల్ ప్రధానితో అయిన ఎప్పటికప్పుడు సంప్రదిస్తూనే ఉన్నాడు. మాక్లీడ్ ప్రకటన జరిగేంత వరకూ అయిన లండన్‌లోనే ఉండవచ్చు.

బ్రిటిష్ శ్వేత పత్రానికి అట్టే సవరణలు చేయకుండానే ఆఫ్రికన్ వర్గాల కన్నిటికీ ఆమోద యోగ్యమైన రాజ్యాంగాన్ని ప్రతిపాదించడానికి పిలుస్తున్నదని జాతీయ కాంగ్రెస్ నాయకుడు శ్రీ లోరెన్స్ కాటలుంగు అన్నారు.

లాఠీ ప్రయోగం వార్తల ఖండన

ఉన్నత పోలీసు అధికారి వివరణ

బెంగళూరు, జూన్ 26

కార్వార్‌లో జూన్ 24న మహారాష్ట్ర ఏకీకరణ సమితి అనుయాయులపైన పోలీసులు లాఠీ ప్రయోగం జరిపారని కొన్ని పత్రికలు ప్రచురించిన వార్తలను పోలీసులు ఖండించారు. ఒక కళాశాలలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జట్టి, విద్యామంత్రి శ్రీ అన్నారావు గానాముఖ్‌లు ప్రసంగిస్తూండగా మహారాష్ట్ర ఏకీకరణసమితి అనుయాయులపైన పోలీసులు లాఠీ ప్రయోగం జరిపారని పత్రికలు వార్తలు ప్రచురించాయి. సమావేశం సాగుతుండగా నినాదాలు చేసినవారిలో 19మందిని అరెస్టుచేసి అనంతరం విడుదల చేశారని పోలీసు ఉన్నతాధికారి ఒకరు పి. టి. ఐ. విలేఖరితో అన్నారు ముఖ్యమంత్రి ప్రసంగించిన అనంతరం విద్యామంత్రి ప్రసంగిస్తూండగా సభికులలో కొంత మంది నినాదాలు చేయడం ప్రారంభించారు పోలీసులు జోక్యం కలిగించుకొని వారిని అరెస్టు చేశారని అనంతరం సభ ప్రశాంతంగా జరిగిందని ఆ పోలీసు అధికారి తెలియజేశారు.

హాకీలో భారత్ విజయం

న్యూజిలాండ్, జూన్ 26

న్యూజిలాండ్‌లో సర్యటిస్తున్న భారత్ హాకీజట్టు పాపర్టీ జట్టును 12 గోలులు కొట్టి ఓడించింది.

చెట్టుకూలి ఇద్దరి మృతి

మొహరం వేడుకలలో దుస్సంఘటన

ఇండోర్, జూన్ 26

మొహరం వేడుకల సందర్భంగా మోలో వేడుకలు భారీఎత్తున జరిగాయి ఊరేగింపుగా వెడుతున్న జనసందోహంపై ఒక చెట్టు విరిగిపడి ఇద్దరు మరణించారు అందులో 8ఏళ్ళ బాలుడు కూడా వున్నాడు కిమందికి తీవ్రంగా గాయాలు తగిలాయి క్షతగాత్రులలో అయిదుగురిని మోకంలోన్నింటు బోరు అనుపత్రిలో చేర్చారు. మిగతా ముగ్గురిని ఇండోర్‌లోని యశ్వంతరావు అనుపత్రిలో చేర్చారు. వారిపరిస్థితి విషమంగా వున్నట్లు తెలుస్తున్నది.

* * *

చెట్టుకు జీప్ డీ

ఒకరి మృతి; 4 గురికి గాయాలు

నాగపూరు, జూన్ 26

ప్రయాణం చేస్తూన్న జీపు రోడ్డు ప్రక్కనున్న చెట్టుకు డీకొన్నందున ఒకడు మరణించాడు. నలుగురు గాయపడ్డారు. ఈ ప్రమాదం ఎట్మాల్ ప్రాంతంలో జరిగింది.

క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్చారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నదట.

ధార్వా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఈ జీపు ఎట్మాల్ పోతుండగా ఈ సంఘటన సంభవించింది.

స్నేహితో చర్చలు ఆనందంగా ఉంటాయి

నైజీరియా ఆర్థికమంత్రి ప్రశంసలు

అగ్రా, జూన్ 26

(భారతీయులు చూపేసా సోహార్ద మిత్రత్వాలు కారణంగా భారతదేశ సందర్శనకు తాము చాలా ఆనందపడుతున్నామనీ నైజీరియా ఆర్థిక మంత్రి శ్రీ ఒకోటి ఎబో నిన్నఇక్కడ అన్నారు. ప్రధాని శ్రీ నెహ్రూ గురించి మాట్లాడుతూ విదేశాల సమస్యలను గూడా తమ స్వంతంగానే భావిస్తారని, వారిని కలుసుకొని సమస్యల్ని చర్చించటం చాలా ఆనందంగా ఉంటుందనీ అన్నారు.

ఇండియా, నైజీరియాల మధ్య సత్సంబంధాలు నెలకొన్నాయనీ, వాటిని మరింతపటిష్టంచేసి, ఉభయ దేశాలమధ్య వర్తక, వ్యాపారాలను అభివృద్ధిపరచటమే తమలక్ష్యమనీ చెప్పారు,

వీరు తమ ఆర్థిక సంఘనత్కులతో కూడి తాజ్‌మహాలు సందర్శనార్థం నిన్న ఇక్కడకు వచ్చారు.

తాజ్‌మహాల్ శిల్ప నిర్మాణ చాతుర్యానికి ముగ్ధుల మయ్యామని పత్రికా విలేఖరులతో శ్రీ ఎజ్జా అన్నారు.

వీరు నిన్న సాయంత్రం ఢిల్లీ వెళ్ళారు.

బదరీనాథ్ యాత్ర

'మృత్యుమారం' మూసివేతకు ప్రభుత్వం ఆలోచన

లక్నో, జూన్ 26

బదరీనాథ్‌కు పోయే దారిలో ఇటీవల జరిగిన మూడు బస్సు ప్రమాదాలలో ఎందరో మరణించిన అనంతరం, ఆ సంఘటనలకు కారణం చూడమని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రవాణా శాఖ డెప్యూటీ కమీషనర్‌కు ఉత్తరువు చేసింది.

అసలు బదరీ యాత్రకు ఈ మార్గాన ప్రభుత్వమే బస్సులు నడపాలనుకొన్నదట. కాని అదారి బహుప్రమాద భరితమైనదని అప్పటి రవాణా శాఖ కమీషనర్ హెచ్చరించడం వల్ల ఆ ప్రయత్నం విరమించారు. ఇటీవల అదేదారిని బస్సులు నడపడానికి ప్రయివేటు సంస్థకు అనుమతి నిచ్చారు. దాని ఫలితంగా మూడు బస్సులు ఇప్పటికే బోల్తాపడ్డాయి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం అత్వరలోనే ఈ దారిని మూసివేయగలదని భక్తులు తెలుపుతున్నారట

మొహరం వేడుకలలో కొట్లాటలు

6 గురికి గాయాలు

భాగల్‌పూర్, జూన్ 26

మొహరం వేడుకలలో రెండు వర్గాల వారు కాల్‌గాంగ్ వద్ద కొట్లాడుకున్న కారణంగా 6గురికి గాయాలు తగిలాయి. ఈ సందర్భంలో 12 మందిని అరెస్టు చేశారు కాల్‌గాంగ్‌లో ప్రస్తుతం ప్రశాంత వాతావరణం నెలకొనివుందని జిలా న్యాయాధికారి పి. టి. ఐ. విలేఖరికి తెలియజేశారు.

కాందిశీకులపై పోలీసుల కాల్పులు: ఐదుగురి మృతి

కలకత్తా, జూన్ 26

ఇక్కడకు అయిదు మైళ్ళదూరంలోవున్న బాగ్జోలాలోని కాందిశీక శిబిరంలోని కాందిశీకులమధ్య పోలీసుల మధ్య నేడు ఘర్షణ జరిగింది. మొదటపోలీసులు బాష్పవాయువు ఉపయోగించారు. అనంతరం జరిపిన కాల్పులలో 5 గురు కాందిశీకులు మృతినొందారు.

నగదు విరాళాలివ్వాలని కోరుతూ నిరశన దీక్ష సాగిస్తున్న 5గురు కాందిశీకులనూ ఆ దీక్ష విరమించమని కోరడానికి పోలీసుల దళం కాందిశీక శిబిరానికి వెళ్ళింది. దీక్ష విరమించని పక్షంలో వారిని అనుపత్రిలో చేర్చడానికి ఒప్పుకోమని పోలీసులు కోరారు. పెద్దగుంపు పోలీసులు చుట్టూ గుమిగూడి కాందిశీకులకు అనుపత్రికి తరలించకుండా అడ్డగించారు.

పోలీసులపైకి రాళ్ళు రప్పలు విసరడం ప్రారంభించారు. అప్పుడు పోలీసులు బాష్పవాయువు ఉపయోగించారు. అయినా కాందిశీకులు పోలీసులపైన మరోసారి తలపడటంతో పోలీసులు కాల్పులుజరిపారు

హిందూమహాసభ ప్రసో. పా. నాయకుల ప్రకటన

బాగ్జోలో కాందిశీక శిబిరంపై పోలీసులు జరిపినకాల్పులు కారణంగా 5గురు మరణించారనీ 27 మందికి గాయాలు తగిలాయనీ హిందూ మహాసభ, ప్రజా సోషలిస్టు పార్టీ నాయకులు ప్రకటించారు. మృతుల సంఖ్య ఎంతో అధికారులు ప్రకటించలేదు. 24 పరగణాల జిల్లా న్యాయాధికారి తదితర ఉన్నతాధికారి కాందిశీక శిబిరం వద్దకు వెళ్ళారు.

జకార్తా విప్లవదళంపై గస్తీసైన్యం కాల్పులు

4గురి మరణం: గస్తీకార్పొరల్ శ్రీ హింసెల్వెకల్‌తోసహా

జకార్తా, జూన్ 26

దార్ ఉల్ ఇస్లామ్ విప్లవోద్యమ దళంపై అకస్మాత్తుగా దాడిచేయగా 4గురు మరణించారనీ అనేకులు గాయపడ్డారని బాండూంగ్ దగ్గరలో నున్న టజెమెడాంగ్ గస్తీదళం వివరణకర్త నేడు తెలియజేశారు.

ఆ వివరణ కర్త యింకా యిలా తెలియజేశారు. గస్తీదళం కార్పొరల్ బాండీ నాయకత్వాన ఈ దాడి జరిపింది. ఈ దళంలో ముగ్గురు గాయపడ్డారు. వీరిలో కార్పొరల్ హింసెల్వెల్ ఒకరు ఇప్పటికే దళంపై దాడి జరిగిందో. అది గత కొన్నిసంవత్సరాలుగా అనేక గ్రామాలలో బిభత్సకాండ జరుపుతూ తప్పించుకొని తిరుగుతూవుంది. ఈ విప్లవోద్యమం గాలిసోకిన వాటిలో అతిదుష్టమైన దల్లాటి జిమిడాంగ్ ప్రాంతమే.

కాంగ్రెస్ అభ్యర్థిత్వంకోసం అందుని దరఖాస్తు

చిందువారా, జూన్ 26

బాలోయే లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా చిందువారానియోజకవర్గంనుంచి పోటీచేయడానికి శ్రీ అజ్జుల్ మజీద్ అనే 60 ఏండ్ల అందుడు దరఖాస్తు పెట్టుకొన్నాడు.

గత40ఏండ్లనుంచీ కాంగ్రెస్‌తో తనకు సంబంధమున్నదని అతనివాదన.

36 లోక్‌సభ స్థానాలకు, 288 శాసనసభ స్థానాలకు 1195 మంది దరఖాస్తులు పెటుకొన్నారు.

లోక్‌సభ స్థానాలకు దరఖాస్తు చేసిన 140 మందిలోను 15మంది మహిళ లున్నారు. విధానసభకు దరఖాస్తుచేసిన 1055 మందిలోను 75 మంది మహిళలున్నారు.

నిరాయుధీకరణ సమావేశం

విస్తృత పరచాలని రష్యాకు అమెరికా ప్రతిపాదన

వాషింగ్టన్, జూన్ 26

పది దేశాలతో కూడిన నిరాయుధీకరణ సమావేశాన్ని 20 దేశాలకు విస్తృతపరచాలని అమెరికా రష్యాకు ఒక ప్రతిపాదన చేసింది.

అసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలకు యీ సమావేశంలో ప్రాతినిధ్యం ఇవ్వాలని, అమెరికా ప్రతిపాదించినటు అమెరికా ప్రభుత్వ కార్యాలయం ప్రకటించింది.

భారతదేశం, పాకిస్తాన్. జపాన్, న్యూజిలాండులకు ఈ సమావేశంలో ప్రాతినిధ్యం ఇవ్వాలని యీ ప్రతిపాదన.

రాజమండ్రి, జూన్ 26

గౌతమీ జీవ కారుణ్య సంఘానికి లండను బాంక్ లీ బ్యాంకు రు 1,393 00 నిరాళ మిచ్చారని కార్యదర్శి శ్రీ ఎమ్. అరవిందం నేడు తెలియజేశారు.

రవాణా శాఖాధికారి కార్యాలయం మార్పు

హైదరాబాదు, జూన్ 26

హైదరాబాదులో మోజం జాహీ రోడ్డులోని సమాచార పౌర సంబంధముల శాఖ కార్యాలయం ప్రక్కన గల రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు అథారిటీ ట్రాన్స్‌పోర్టు కమిషనరు కార్యాలయాన్ని మసాబ్ టాంకి వద్ద నున్న "హిమాయత్ మంజిల్" అనే పైవేటు భవనంలోకి మార్చారు. ట్రాన్స్‌పోర్టు కమిషనరు శ్రీ డి బసవరాజు, (ఐ ఏ ఎస్) కార్యాలయంలో కొత్త ఫోను నెంబరు 34442 ఆయన ఇంటిలోని ఫోను నెంబరు 2327.

మాస్కోకు ఉత్తర వియత్నాం ప్రధానిరాక

లండన్, జూన్ 26

రష్యా ప్రభుత్వం ఆహ్వానంపై సోవియట్ భూమిలో పర్యటనకు ఉత్తర వియత్నాం ప్రధాని ఫామ్ వాన్‌డోంగ్ నేడు మాస్కో చేరారు. విమానాశ్రయం వద్ద సోవియట్ ప్రధాని నికిత క్రుష్చేవ్ ఆయనకు స్వాగతం యిచ్చారు.

టిటోకు అనారోగ్యం

గ్రంథుల ఉబ్బువ్యాధి తీవ్రజ్వరం

బెల్‌గ్రేడ్, జూన్ 26

యుగోస్లావియా అధ్యక్షుడు జోసెఫ్ బ్రాజ్ టిటో అస్వస్థతకు గురయ్యారని నేడు అధికారికంగా వెలువడిన బులెటిన్ వెల్లడించింది. ఆయన తీవ్ర జ్వరంతో గ్రంథుల ఉబ్బు వ్యాధితో బాధపడుతున్నారట.

మధేల్ ప్రజా సమితి అధ్యక్షుడు

జూన్ 26

హైదరాబాద్, జూన్ 26

శాసన పరిషత్తు సభ్యుడు శ్రీ నరసింహారావు అధ్వర్యంలో మధేల్ పంచాయతి సమితి కాంగ్రెస్ నాయకుని ఎన్నిక జరుగుతుంది. నాయకుడుగా ఎన్నికైన వ్యక్తి పంచాయతి సమితి అధ్యక్షుడవని పోటీ చేస్తారు. ఈ పోటీ జూన్ 30 న జరుగుతుంది. శ్రీ రంగారావు ఆదిలాబాద్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడుగా ఎన్నికవడంతో ఈ పదవి ఖాళీ అయింది.

ప్రదేశ్ కాంగ్రెస్ పరిశీలకులు

జులై 2, 3 తేదీలలో నల్గొండ జిల్లా పర్యటన

హైదరాబాద్, జూన్ 26

ప్రదేశ్ కాంగ్రెస్ తరపు పరిశీలకులు జులై 2, 3 తేదీలలో నల్గొండ జిలాలో పర్యటిస్తారు.

పరిశీలకుల పేరు; శ్రీ వి. వర. సింహాచారి, శ్రీ ఎమ్. భోజ్‌రెడ్డి

భూటాన్ పంచవర్ష ప్రణాళిక

తాత్కాలిక ప్రతిపాదనలు

గాంగాక్, జూన్ 26

ప్రస్తుతం భూటాన్‌లో ఉన్న భారతీయ ప్రణాళికాసంఘంతాలూకు సాంకేతిక బృందం, భూటాన్ ప్రభుత్వం చర్చలు జరిపి భూటాన్ పంచవర్ష ప్రణాళికకు సంబంధించిన తాత్కాలిక ప్రతిపాదనలను రూపొందించినాయి. చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగాయి.

తిరుపతిలో సంస్థలకు బంజరుల సేకరణ

గోవిందరాజులునాయుడు అధ్యక్షులుగా సంఘ నియామకం

తిరుపతి, జూన్ 26

తిరుపతిలో వెలకానని సంస్థల కోసం ఆ పరిసరాలలోని బంజరు భూములను సేకరించడానికి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ గోవిందరాజులునాయుడు నాయకత్వాన తాత్కాలిక సంఘాన్ని నియమిస్తూ ఆంధ్రప్రభుత్వం నేడొక ఉత్తరువు చేసింది.

తాంబేలును తిని 18 మంది మృతి

గత నెలలో కేరళలో దుర్ఘటన

త్రివేంద్రం జూన్ 26

తాంబేలు మాంసం తిన్న ఫలితంగా గత నెలలో 18 మంది మరణించారని, కేరళ ఆహార మంత్రి శ్రీ వేలప్పన్ నేడు శాసన సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

బీరుట్, జూన్26

ఈ సంవత్సరం మక్కాకు ముస్లిం యాత్రికులు 1,185 000 రావచ్చునని తెలుస్తోంది యీ ఏటి యాత్రికుల కాకిడి ఇంతవరకు ముందు సత్వరాలో కనీ, వినీ ఎరగనట్లు యాత్రికసంఘం తెలియజేస్తున్నది

ప్లాట్ల వేలం అమ్మకం

హనుమకొండ బస్ రోడ్డువద్ద పూటళ్ళకు షో రూములకు అంగళాలను అనుగుణ్యంగా ఉండే వివిధ సైజుల నాలుగు ప్లాట్లు ఆదివారం27 6 61న పగలు 10 గంటలకు, అదే రోజున మధ్యాహ్నం 4 గంటలకు సీమ్ నగర్ (హనుమకొండ)లోని ఒక షెడ్డు అంగళా వేలంలో అమ్మబడును వివరాలకు :

ఎసెట్ ఆక్షనీర్
ఫోన్: 34969

(సి ఏ-1903)

మధ్యాహ్న భోజనం

నెల్లూరులో విరాళాలు

నెల్లూరు, జూన్ 26

ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటు చేసే నిమిత్తం, నెల్లూరు, కోవూరు తాలూకాలలో ఇంతవరకు 17 వుట్ల వరి ధాన్యం వదాన్యులు, సితి వరులు అయిన రైతుల నుండి విరాళాల ద్వారా సేకరించారు.

యీ ధాన్యాన్ని జిల్లాలోని వెనుకబడిన సమితి ప్రాంతాలలో 20 మధ్యాహ్న భోజన కేంద్రాలు నిర్వహించేందుకు ఉపయోగిస్తారు ఇప్పటికే పది కేంద్రాలకు కావలసిన ధాన్యాన్ని సరఫరాచేసారు వాటిలో కొన్ని అప్పుడే పని ప్రారంభించాయి.

జిల్లాలోని బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు కూడా వదాన్యులు, సితి వరులుఅయిన రైతులవద్ద సానికంగా పండి తేలికగా లభ్యమయ్యే ధాన్యాలను సేకరించి వీలైనన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజన వసతి ప్రవేశపెట్టవలసిందిగా ఆదేశించారు ఈ పంటకాలంలో విరాళాలు విరివిగా లభిస్తున్నదని అధికారులు ఆశిస్తున్నారు.

న్యూయార్కు, జూన్ 25

అమెరికా స్త్రీలు పొడవైన, వల్లటి మగవారిముఖం చూడడం మానివేశారట యీ మధ్యనే జరిగిన సర్వేవల్ల వీరు జాడైన తెల్లటి మగవారికోసం ఎగబడుతున్నారని తెలుస్తోంది.—నాఫెన్

సివిల్ ఇంజనీరింగ్ కాలేజి (మచిలీపట్నం)

ఏ ఎం. ఐ. ఇ. పరీక్షలకు శ్రేష్ఠమైన శిక్షణఇచ్చే నుప్రసిద్ధ సంస్థ. అప్లికేషన్ ఫారం యితర వివరాలు 25 న.పైసలకు నెం: 2 వెజ్లియలాడ్డి గ్రామర్‌స్కూలునకు ఎదురుగా నున్న మా హైదరాబాదు బ్రాంచి ఆఫీసులో పొందగలరు.

ఎన్.టి. జ్ఞానప్రకాశం. ఎం.ఇ.ఎ.ఎం.ఐ.యి.
ప్రిన్సిపాల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ శ్రీ విభాగము
హైదరాబాదు

ప్రకటన

9, 16 జూన్ 1961 తేదీలలో స్థానిక పత్రికలలో ప్రకటించిన ప్రమును సంస్కరించుకొని, క్రొత్తగా 8వ తరగతి గాని లేక పాత ఎ లేక మిడిల్ పరీక్షగాని, లేక భరుపారముగాని పుత్తీరు [illegible] టెక్నికల్ శిక్షణాలయములో హాయ్యరు యెలిమెంటరీ [illegible] (శివంగా కర్రు) తెలుగులో మాత్రమే పొందదలచిన [illegible] అభ్యర్థులు, కార్యాలయము పనివేయురోజున [illegible] గంటల మధ్యకాలమున 5-7-1961, రోజుగాని అంతకు [illegible] ముందుగా, వయస్సు, మరియు విద్యార్హత సర్టిఫికెట్టులను కలిగి, [illegible] వేసినవారిని కలుసుకొనగలరు.

[illegible] తదితర విషయాలు కార్యాలయములో వ్యక్తిగతంగా [illegible] నవచ్చును.—

తెలుగులోని పై పేర్కొనిన విద్యార్హతలు గలిగిన అభ్యర్థులు మాత్రమే ఈ శిక్షణకర్హులు, తదితరులకిందు ప్రవేశము లేదు.

మిస్ బి. టి. ఆస్లేశ,
ఇన్స్ట్రక్టెస్, ఆఫ్ గర్ల్స్ స్కూల్స్
బషీర్‌బాగ్, హైద్రాబాదు.

ఫిల్టర్ సిగరెట్లు అన్నింటిలోనికి
సిమ్లా బహుళ
ప్రజాదరణ పొందిన కారణం

ఫిల్టర్ తో తాజాతనం
అచ్చమైన పొగాకు రుచి
SIMLA
20 CIGARETTES
A PRODUCT OF THE MARSHALL TOBACCO COMPANY OF INDIA LIMITED
SIMLA
FILTER TIPPED CIGARETTES

గుల్లాతీసంఘం నియామకంపై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వైఖరి

తెనాలి బహిరంగ సభలో పలువురి విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

తెనాలి జూన్ 26

"కృష్ణా, గోదావరి నదీజలాల దినోత్సవ" సందర్భంగా "కేంద్ర ప్రభుత్వం 'గుల్లాతి సంఘ' నియామకాన్ని ప్రకటించినప్పుడు సిగ్గుబడ్డంగా ఊరుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చర్యను గర్హిస్తూ, నిన్నటి బహిరంగ సభలో ప్రదేశ్ జనసంఘ అధ్యక్షులు శ్రీ జూపూడి యజ్ఞ నారాయణ ప్రసంగించారు.

వారి ప్రసంగం యిలా వున్నది: "జనవరి 4న గుల్లాతి సంఘ నియామక విషయాన్ని ప్రకటించింది. ఈ విషయంలో ఏమీ మాటాడకుండా మూగనోము పట్టిన రాష్ట్ర ప్రభుత్వం 17 వ తేదీ వాటికగాని ఒక అభిప్రాయానికి వచ్చే స్థితికి రాలేక పోయింది. జనవరి 25న కాబోలు ప్రభుత్వప్రకటన ప్రకటన వెలువరించింది. కాంగ్రెసు మంత్రులు తమ అంతఃకలహాలతో నతమతమవుతూ రాష్ట్రీయ వంశేమాన్ని మరచిపోయారు.

ఈ సభ సత్యనారాయణ టాకీస్‌లో జరిగింది. జిలా జన సంఘ అధ్యక్షులు శ్రీ విశలేశ్వరశర్మ అధ్యక్షత వహించారు. జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ టి. రామాచార్యులు సభికులకు స్వాగతమిచ్చారు.

శ్రీ యజ్ఞ నారాయణ యిలా అన్నారు: "గుల్లాతీ సంఘం ముందుగా ఒక నిర్ణయానికి వచ్చిన తరువాతనే ఆంధ్ర ప్రదేశ్‌కు చ్చింది. ప్రస్తుతం ఈ సంఘం పని నది జలాల అంచనాలు వేయటం మాత్రమే. 1951 ఒప్పందాన్ని అనుసరించి నదీజలాల వినియోగం వ్యక్తంగా జరిగేటట్లయితే పులిచింతల వగైరా ప్రాజెక్టులతో సహా నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సాగయే ప్రాంతం 26 లక్షల ఎకరాలు ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించటంగాని, వమర్చి మర్చించటంగాని జరిగేటట్లయితే దాదాపు 12 లక్షల ఎకరాలు మాత్రం సాగుబడి జరిగే వీలున్నది

"ఇతర రాష్ట్రాలవారు 22 అభ్యంతరాలు తెలియజేశారు. వీటిలో ప్రధానమైనది ఇది. అంచనాలు ఒకచోట ఎంచినందువల్ల లాభం లేదు. 4, 5 ప్రాంతాల్లో అవసరాన్ని బట్టి అంచనాల వివరాలు సేకరించాలి. వీరు ప్రకటించిన న్యాయశాస్త్ర సంబంధమైన లోపాలు పరిశీలనలో నిలువజాలినవికావు."

ఉపన్యాసం ముగిస్తూ శ్రీ యజ్ఞ నారాయణ "ఏ రాష్ట్రానికైనా ఈ సమస్య విషయంలో తీర్పుకావలసి వుంటే సుప్రీంకోర్టుకు పోవచ్చు 1956 నదీజలాల సంరక్షణ చట్టం ప్రకారం న్యాయవిచారణ సంఘ నియామకం కావాలని కోరవచ్చు. ఈ గుల్లాతీ సంఘం తప్పకుండా అంచనాలు వేయవచ్చునని నా నమ్మకం. అందుకు ముఖ్యకారణం ఈ సంఘం వేరువేరు ప్రాంతాలలో పర్యటిస్తూ, పలువిధాలుగా విభిన్నమైన ప్రకటనలు చేయటమే." అని గుల్లాతీ సంఘ నిజాయితీని శంకిస్తున్నట్లుగా వెలడించారు.

"విశాలాంధ్ర" సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు యిలా మాట్లాడారు: "ఈ సమస్యకు పరిష్కార మార్గం న్యాయబద్ధంగా, పెద్దమనిషి తరహాగా ప్రవర్తించటమే కాని పరిష్కారమార్గం అన్యాయంగా మారితమయింది. న్యాయ నిర్ణయమనేది సంకుచిత దృక్పథంతో జరగగూడదు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గావటం అంటే దేశంగూడా పురోభివృద్ధి సాధించిందన్నమాటే ఆ విషయం స్మరించి నదీజలాల సమస్యను విచారణలోకి దించటం యితర రాష్ట్రాలసంకుచిత దృక్పథానికి చిహ్నంగా భావించవలసి వస్తున్నది."

"అంచనాలు, అంకెలు సేకరించటం గుమాస్తా చేసేపని యిందుకొక సంఘ నియామకం, దీనిగాను వృధా వ్యయం చేయటం, యిది పిరలో "ఖోసా కమిటీ" నియామకాన్ని గుర్తుకు తెస్తున్నది. ఒక పార్టీ న్యాయత్వమైన కేంద్రం రాష్ట్రాలతో సంప్రతించకుండా నే సంఘాన్ని నియమించటం ఘోరాన్యాయం. ఆంధ్రప్రదేశ్ ప్రజలంతా సుసంఘటితమై సమైక్యంగా ఈ సమస్యపై ఆందోళన జరిపాలి అన్నిటికన్నా విచారణీయ విషయ మేమంటే, నదీజలాల విషయంలో వివాదపడుతున్న ఆంధ్రప్రదేశ్, మైసూర్, బొంబాయి మూడు రాష్ట్రాలూ, వీటిపైన కేంద్రం అన్నీ కాంగ్రెస్ ప్రభుత్వాలే" అని వ్యంగ్యంగా పిరు విమర్శించారు.

రాష్ట్ర ప్రజాపార్టీ కార్యదర్శి శ్రీ వ్యాకశేచంద్ర శతపతి మాట్లాడుతూ, "పిటి కాంగ్రెస్ మంత్రులు పూర్తిగా స్వార్థపరులు. వారికి హోదా లూ, పదవులూ, అధికారాలు ముఖ్యం దేశం విస్మరిపోయినా వారికి పట్టదు ప్రజాక్షేమం వారికి అవసరమే లేదు ఉరిప్పాలో ఆంధ్రప్రదేశ్ ఉద్యోగులకు వ్యతిరేకంగా 144 వ సెక్షన్ విధించటం యింకుకు ఒక తార్కాణం" అన్నారు.

ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, "నేటి ప్రభుత్వం" తుగ్లక్ ప్రభుత్వం లాంటిది. నది జలాల సమస్య విషయంలో తంగ్రెస్ ప్రభుత్వం దృక్పథం ఆంధ్రప్రదేశ్‌పై ఎలా వున్నదంటే పాండవులపై దృతరాష్ట్రుని కెంత ప్రేమవుండేదో, అంత. దృతరాష్ట్రుడిలా పాండవుల వాదం న్యాయబద్ధమైనా బహిరంగంగా బలపరచలేక పోయాడో, అలాగే కేంద్రప్రభుత్వం మన రాష్ట్రం వాదాన్ని బలపరచలేక పోతున్నది."

ఈ విషయంలో శ్రీ పలూరి బసవరాజును విమర్శిస్తూ శ్రీ శత వధ్యులు అన్నారు. "శ్రీరాజు దురాహార్ నించి రాష్ట్ర కాంగ్రెస్ మంత్రులు తరచూ ఢిల్లీ వెళ్ళడం గురించిన విమర్శ, నదీజలాల విషయంలో వీరి దృక్పథం బాలాన్యాయం, అవ్యాకరంగా వున్నాయి. న్యాయానికి కాంగ్రెస్ మంత్రులు ఈ సమస్యను పరిష్కరించలేరు. ఈ వివాదాన్ని అంతం చేయలేరు."

స్వతంత్ర పార్టీకి చెందిన శ్రీ బి పాండురంగా రావు గూడా ఈ మహాసభలో పాల్గొన్నారు.

"గుల్లాతీ సంఘ నియామక విషయంగా కేంద్ర ప్రభుత్వం దృక్పథాన్ని గర్హిస్తూ" మహాసభలో తీర్మానించింది.

ధరలు

[కొత్తూరు సీతయ్యగుప్త]

ఫోన్: (4255)

100 కిలో గ్రాముల తూకంలో

పోమవారం, 26-6-1961

నన్నబియ్యం కొ:	62-00	75.00
నన్నబియ్యం పా:	67-00	78.00
ముతక బి:	54 00	56-00
అక్కుళ్ళు(కొ:)	57-00	62.00
అక్కుళ్ళు (పా:)	—	—
19 నెంబరు బి:	59-00	60 50
గొటె బి.		
24 నెం. బి:	65 00	67.00
యస్.కె.కె. బి:	68.00	65-00
కుసుమ బి:	59.00	61-00
డి. బి.	62-00	68.00
కె. 12 బి:	61 00	62-00
తెల్ల జొన్నలు	38.00	40-00
చట్టి జొన్నలు	32-80	36-00
పచ్చ జొ:	34.00	35 00
పసుపు	122.00	124 00
కందులు	43.50	44-25
ఎర్ర కందులు	35.00	39-20
పెసలు	55.00	62-00
మినుములు	54.00	58.00
సెనగలు	44.50	46.00
ఉలవలు	36.00	—
బెల్లం	28.00	35.00
మిర్చి	110.00	150-00
చింతపండు	68.00	93.00
ఉల్లిగడ్డ	16.00	20 00
గోధుమ	55-00	60 00
మక్క గోధుమ	53-00	55.00
కుసుమలు	55.00	56 00
నువ్వులు	185.00	145 00
ఇలాచివలుకు	81.00	82.00
,, పెద్దది	119-00	120-00
అముదాలు	—	72-00
పత్తిగింజలు	38.00	37.00
నూని 10 కి.గ్రా	22.25	—
పెద కందిపప్పు	59.00	60.00
చిన్నకందిపప్పు	52.00	54.00
మినప పప్పు	75.00	76.00
పెసరపప్పు	72.00	77.00
సెనగ పప్పు	55.00	56.00
శనగపప్పు	54.00	55.00
ఉలవపప్పు	45.00	46.00
ధనియాలు	85.00	90.00
ఇలాచికాయ		

డెబ్బడ భూమయ్య నారాయణ

వెండి బంగారం నగలవర్తకులు

సిద్దింబర్ బజార్

(ఫోన్: 5260)

తేజావు బంగారం	141-75
కిసాన్ మార్కు బిళ్ళ	141-00
వెండి వంద తులాలకు	235-10
,, తు 1 కి	2-37
నవరసు	93.00

బొంబాయి మార్కెట్టు

బొంబాయి, జూన్ 26

వెండి (రెడి)	203.05
వాయిదా	203.65
బంగారం (రెడి)	120-60
వాయిదా	118 95
సావరిన్	94-75
ప్రతి రెడి (క్వింటల్‌ధర)	
బెంగాల్ జేకి రు.	229-00 263.00
ధోలేరా	218.00 219 00
జరిల్లా	229.00 256.00
విజయాబోల్	259-00 298-00
విదేశీ	
కరాచీ	1625.00 1950-00
మాడాస్	1375.00 1900-00
అమెరికా	1310-00-1320.00
,, (గుడ్‌మిడ్లింగ్స్)	1870
	1875
నూనెగింజలు (వాయిదా)	
అముదాలు (పె)	180.50
అవిశె (పె)	40 62
ప్రతి గింజలు (పె)	95.50
నూని గింజలు (రెడి)	
పేరుపెనగ పెదవి	54 25
,, (నిజాం)	53.00
కోరమాండల్	57-25
అవిశె (పెదవి)	40.25
(చిన్నవి)	38-25
అముదాలు (మద్రాసు)	25.87
(పెదవి)	24 50
వేరుశనగ నూని,, (రెడి)	23 00
అవిసెనూని (రెడి)	18.65
అముదం మొదటి పిటు	16 70
రెండవ రకం	16-20
కొబ్బరి నూని	26 00
కర్పూరం (రెడి)	123 50
లవంగాలు (,,)	335.00
మిరియాలు (,,)	280 00
పొదరసం (,,)	1525.00
దాగి (తుక్కు)	220.00
కీసం	175.00
తుత్తునాగం	165 00
తగరం	171-50
150 తి ఇటలీ	16-58
120 తి ,,	16.53
150 తి జపాను	18-73

హృషీకేశం బస్సు ప్రమాదం

ముప్ఫైయిద్దరు మరణం పదిమందికి గాయాలు

హృషీకేశం, జూన్ 26

ఇక్కడకు 28 మైళ్ళ దూరంలో నున్న టోటావద సంబంధించిన బస్సు ప్రమాదంలో 30 మంది మృతులైనట్లు, 4 గురు గాయపడినట్లు లోగడ ప్రకటించాము తాజావార్తలవల్ల 32 మంది మరణించినట్లు, 10 మంది గాయపడినట్లు తెలుస్తున్నది.

ఈ ప్రమాదానికి గురయిన వారందరూ అఖిలభారత సాధుసమాజ మాజీ అధ్యక్షుడు శ్రీ నంత్ తత్కోజీ మహారాజ నాయకత్వాన ప్రయాణిస్తున్న యాత్రికులని బస్సార్వాత్ మోటారు స్వంత్ దారుల సంఘ ఎగ్జిక్యూటివ్ తెలుపుతున్నారు.

మృతుల భౌతికదేహాలకు సంఘటన సంబంధించిన ప్రదేశంలో శ్రీ తత్కోజీఅంత్యక్రియలు జరిపారు

లావోస్ సమస్యపై ప్రతిష్టంభన

కృష్ణమీనన్ రాకతో తొలగిపోగలదని ఆశాభావం

జెనీవా, జూన్ 26

లావోస్‌పై జెనీవా సమావేశంలో ఏర్పడిన ప్రతిష్టంభన, భారత ప్రతినిధి శ్రీ వి. కె. మీనన్ రాగానే తొలగిపోగలదని, ఆయన రాకతో యీ సమావేశానికి నవజీవనం రాగలదని జెనీవానుంచి ఒక విలేకరి వ్రాస్తున్నాడు.

లావోస్ పై అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం వాత్సను నిర్వహిస్తూ కంబోడియా నాయకుడు సిహనూక్ చేయదలచిన ప్రతిపాదనలను వివరించినట నిన్న ప్రకటించాడు

మంగళవారంనాడు శ్రీ వి. కె. మీనన్ ఇక్కడికి రానున్నారు. ఆయన రాగానే కొత్త ప్రయత్నాలు ప్రారంభంకాగలనని విశ్వసిస్తున్నారు

కంబోడియా నూడబడు శ్రీ మీనన్ సదస్సులో దాదాపు రెండు మాత్రం ఒకటి వియత్నాంలోని ఒక పాశ్చాత్య దేశ ప్రతినిధి అన్నాడు.

జులై రెండవవారం దాటిన తరువాత 'శిఖరాగ్ర' సమావేశం మళ్ళీ జరగగలదని ప్రెస్సీనాన్ని పామా అన్నాడు అయితే యీ సంభావనలు ఎక్కువజరిగేదిఅయినవివరించలేదు.

ఈ సమావేశం లావోస్‌లో జరగాలని ఆయన సోదరుడు అన్నాడు. దాదాపు అన్ని చిక్కులు తొలగినట్లేనని, అవి రేపటిలో మిగిలిన చిక్కులు తొలగి పోగలవని కూడా అన్నాడు.

జూరిచ్ నుంచి ప్రెస్సీ బెసోంబాత్ ఇక్కడికి రానున్నారు. కాని ఆయన్ను ఫ్రాంకో పారిస్ లో తన కుటుంబంతో ఒకవారంరోజులు గడిపేందుకు వెళ్ళిపోతున్నారు. అక్కడి నుంచి ఆయన కాంబోడియా వెళ్తారు.

లావోస్‌పై 14 దేశాల సమావేశం ప్రారంభమై ఇంగ్లీషు అరువారాలు పూర్తయి పోయే వారం ప్రారంభమవుతుంది ఈ సమావేశం ముందు రెండుప్రధానసమస్యలున్నాయి. ఒకటి రష్యా ప్రతిపాదించింది. రెండవది పశ్చిమ రాజ్యాలు ప్రతిపాదించింది.

1 లావోస్ తటస్థంగా ఉండాలి. లావోస్‌పై ఒప్పందం కుదురిన 30 రోజులలోగా విదేశీ సైన్యాలను, తదితర సిబ్బందిని ఉపసంహరించివేయాలి. ఇది రష్యా ప్రతిపాదన.

2 రెండవది ప్రెంచి ప్రతిపాదన దీని ప్రకారం లావోస్ ప్రభుత్వం తటస్థంగా ఉంటానని ప్రకటించాలి. ఈ తటస్థ విధానాన్ని గౌరవిస్తామని లావోస్ సమావేశం ప్రకటించాలి.

మూడు వర్గాలకు అంగీకారమైన [illegible] యీ సమావేశంలో [illegible] ఏర్పరచడానికి సిద్ధంగా ఉన్నదని కాంబోడియాకు చెప్పి హితంగా చెప్పి వర్గాలలో అన్నారు.

కాంబోడియా ప్రధాని, మితవాద లావోస్ విద్యామంత్రిమధ్య సన్నిహితయం ఒప్పందం కుదిరిందని కూడా వర్గాలలో అన్నారు.

లావోస్ తటస్థం, అంతర్జాతీయ అజమాయిషీ మొదలైన అంశాలపై ప్రెస్సీ సోవన్నపామాకు ఉన్న అభిప్రాయాలకు యీ పథకం సన్నిహితంగా ఉన్నదనికూడాయీ వర్గాలలో అన్నారు.

లావోస్ పథకాన్ని యీ వారాంతంలో యీ సమావేశంలో ప్రతిపాదిస్తారనీ, కాంబోడియా దీనిని బలపరుస్తుందనికూడా యీ వర్గాలలో అన్నారు.

ప్రజావసరకార్యాలలో కాంగ్రెస్ వారిప్రవేశం

ఉచితమని అఖిలపక్ష నదీజలాల సభలో శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య సూచన

విజయవాడ, జూన్ 25

"ప్రజావసర కార్యకలాపాలకు సంబంధించిన ఉద్యమాలలో, ఆందోళనలలో కాంగ్రెసు వారు పాల్గొనవచ్చు అంటూ అఖిలపక్ష నదీజలాల కార్యాచరణ సంఘ సభలో అధ్యక్షులు శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య (కాంగ్రెస్, యం. పి.)ఉద్ఘాటించారు.

నదీజలాలదినోత్సవ సందర్భంగా జరిగిన ఈసభలో శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు మాట్లాడుతూ, 1951 లో అయా రాష్ట్ర ప్రభుత్వాల ఒప్పందమీద జరిగిన ఒడంబడికను తిరుగదోడడం అన్యాయమనీ, ఈ విషయంలో అన్నిపక్షాలూ ఆందోళన సాగించాలనీ, 25 సంవత్సరాలపాటు ఉండాల్సిన ఒడంబడిక పదేళ్ళకితిరగబడాలనడం న్యాయవిరుద్ధమనీ అన్నారు.

శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులపని విలంబనలేకుండా కొనసాగాలని హెచ్చరించారు.

శ్రీ సాధు సుబ్రహ్మణ్యం, మల్లిల శ్రీరామమూర్తి, వెల్లంకి విశ్వేశ్వరరావు, జగన్నాథం, కోటేశ్వరరావు అయావిపక్షాల ప్రతినిధులుగా సభలో ఉపన్యసించారు.

గుల్లాతీసంఘ నివేదికతో నిమిత్తం లేకుండా ప్రాజెక్టులపని సాగాలనీ, 1951 ఒప్పందం అలాగే అమలుజరగాలనీ సభలో తీర్మానించారు.

తూర్పు జర్మనీని గుర్తించే ప్రశ్నలేదు

బెర్లిన్ సమస్యపై రష్యాతో సంప్రదించవలసిన పనిలేదని అడినోవర్

న్యూయార్క్, జూన్ 25

తూర్పు జర్మనీని గుర్తించడానికి పశ్చిమజర్మనీ ప్రభుత్వం కానీ, లేక వ్యక్తులుకాని సమ్మతించదనీ, ప్రపంచ ప్రజాభిప్రాయంవల్ల జర్మనీ ఏకీకరణ సమస్య త్వరలోనే పరిష్కారం తీగలదనీ, రష్యాతో బెర్లిన్ సమస్యపై సంప్రదించవలసిన పనేమీ లేదనీ పశ్చిమజర్మనీ ఛాన్సలర్ డాక్టర్ కోన్రాడ్ అడినోవర్ అన్నారు.

టెలివిజన్ గోష్ఠిలో శ్రీ అడినోవర్ పై విధంగా అన్నారు:

యియన్నాలో బర్లిన్ సమస్యపై కృష్చెవ్ వెలిబుచ్చిన అభిప్రాయం కాని, కృష్చెవ్ నిర్ణయం కాని అశ్చర్యాన్ని కలిగించటం లేదన్నారు అదొక వార్త కూడా కాదన్నారు.

జర్మనీ ఐక్యత పట్ల పశ్చిమ జర్మనీ ప్రజలకు ఆసక్తి ఉన్నది అని ప్రశ్నించగా తప్పకుండా జర్మనీ ఐక్యత అనేది, జర్మన్లమనే భావంతో అందరిలోను కలిగిన అభిప్రాయం. తూర్పుజర్మనీ ప్రజల స్వేచ్ఛలేనందువల్ల, పశ్చిమ జర్మనీ ప్రజలు ఆందోళన పడుతున్నారు ఇది యూరప్‌కు, ప్రపంచానికంతటికి సంబంధించిన సమస్య" అన్నారు అడినోవర్.

దౌర్జన్యాలకు దిగకుండా యీ సమస్య పరిష్కారం కాగలదా అని శ్రీ మోర్గన్ ప్రశ్నించగా, "ఇది ప్రజాభిమతానికి సంబంధించింది. సోవియట్ ఆక్రమిత ప్రాంతాన్ని పట్టుకొని వేళ్ళాడవలసిన అవసరం రష్యాకివ్వలేమీలేదు." అన్నారు.

కక్షసాధించాలనే ఉద్దేశంలో జర్మనీయుద్ధం ప్రారంభిస్తుందని రష్యా భయపడుతున్నదనీ, అయితే జర్మనీదురాక్రమణ స్వభావం గల యుద్ధాన్ని ప్రారంభించదని కృష్చెవ్‌తో నహా అందరికి తెలుసనీ అన్నారు.

జర్మన్ సైన్యాలను వాటో సైన్యాలతో విలీనం చేయటం జరిగింది. వాటో కేవలం రక్షణ ఒడంబడిక ఇది దురాక్రమణ ఎన్నడూ చేయదు అని కూడా వివరించారుఅడినోవర్.

గోదావరిలో నీరు మళ్ళించాడాలంటు

గుల్లాతీసంఘం పర్యటనలో ధవళేశ్వరం పరిశీలన

రాజమండ్రి, జూన్ 26

నదీజలాల వివాదాలకు సంబంధించి నిన్న దవళేశ్వరం వచ్చిన విశేషాధికారి లంకా, బొబ్బిలంకా, పిడకిల లంకలపట్ల పిటి కొలతలను పరిశీలించారు. ఈ సందర్భంలో శ్రీ గుల్లాతి వెంట శ్రీ జైనీ, హూడీ ఉన్నారు. వీరితోపాటు జిల్లా ఇంజనీరు వెంకట్రామనీ, డివిజన్ ఇంజనీర్ కిరీటాన్ కూడా ఉన్నారు.

ఈ సంఘం సిపెంబరులో మరో మారువచ్చి గోదావరిలో లభ్యమయే నీటిని సరిగా మాని అంచనా వేసుకోవాలని భావిస్తున్నదట.

వీరు నిన్న రేపు యిలో లో నుండాను వెళ్ళారు.

Printed by K. R. Pattabhi ram. B.A at the "Deccan Chronicle Press 36 Sarojini Devi Road. Secunderabad and published by K. R. Nagdagopal L.M.E.E. for the Proprietors. Editor: P. Nageshwara Rao.

నెహ్రూ [illegible] అంగీకారం

అస్సాం కొండజాతులకు మంచిదేనని కాంగ్రెసు వాదుల సూచన

షిలాంగ్, జూన్ 26

అస్సాంలో స్వతంత్ర ప్రతి పత్తిగల జిల్లాలకు స్కాట్లాండు పద్ధతి పరిపాలన వ్యవస్థను ఏర్పరచాలన్న నెహ్రూ ప్రతిపాదన కొండజాతుల వారి అభిమతానికి అనుగుణంగా ఉన్నదని కాపాయ్, జాంతియా జిలాల కాంగ్రెసు సంఘ సమావేశం తీర్మానంలో పేర్కొన్నది.

కాంబోడియా ప్రధాని, మితవాద లావోస్ విద్యామంత్రిమధ్య సన్నిహితయం ఒప్పందం కుదిరిందని కూడా వర్గాలలో అన్నారు.

లావోస్ తటస్థం, అంతర్జాతీయ అజమాయిషీ మొదలైన అంశాలపై ప్రెస్సీ సోవన్నపామాకు ఉన్న అభిప్రాయాలకు యీ పథకం సన్నిహితంగా ఉన్నదనికూడాయీ వర్గాలలో అన్నారు.

లావోస్ పథకాన్ని యీ వారాంతంలో యీ సమావేశంలో ప్రతిపాదిస్తారనీ, కాంబోడియా దీనిని బలపరుస్తుందనికూడా యీ వర్గాలలో అన్నారు.

30-6-61తేదీన మ్యాట్నీతో విడుదల!

★ధరణీ రివా★

బాటసారి

భానుమతి, నాగేశ్వరరావు, జానకి, సూర్యకాంతం, రమణమూర్తి, లింగమూర్తి, పంగర, రామన్నపంతులు.

నిర్మాత. దర్శకుడు, పి.రామకృష్ణ

కమల్ రాజేశ్వర్ శ్రీనివాస్
హైదరాబాద్ విశాఖపట్నం వరంగల్

అటలు: 2-30 6-00 9-30

-నవయుగ-